


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 352, పేజీలు - 08

సోమవారం, ఏప్రిల్ 8, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# ఇదేం రాజకీయం

## - బూతుల్లో తగ్గేదేలే అంటున్న నాయకులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో తిట్ల దండకం మళ్లీ మొదలైందా అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. గతంలో కేసీఆర్ ఒక్కరే ఈ పనిచేసేవారని, ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ కూడా కేసీఆర్‌తో పోటీ పడుతన్నాయని అంటున్నారు. చూస్తుంటే తెలంగాణలో తిట్ల దండకం పోటీ నడుస్తున్నట్లు కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవతలి పార్టీ ఒక్క మాట అంటే.. ఇవతలి పార్టీ తామేం తక్కువ అన్నట్లు నాలుగు తిట్లు ఎక్కువే తిడుతోంది. దీంతో గతంలో హుందాగా ఉన్న రాజకీయాలు ఇప్పుడు ఎటుపోతున్నాయి అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకప్పుడు ప్రజామోదం పొందేలా విమర్శలు ఉండేవి. పాలనాపరమైన నిర్ణయాలకే పరిమితమయ్యేవి. నాయకులు కూడా తమ పరిధి మేరకే విమర్శలు చేసేవారు. హుందాగా వ్యవహరించేవారు. కానీ ఇప్పుడు విమర్శలు హద్దులు దాటిపోతున్నాయి. నేతలు సహనం కోల్పోతున్నారు. ఏ సర్టిఫికెట్ సినిమాకన్నా దారుణంగా ఉంటున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. విమర్శ వికృత రూపం దాలుస్తోందన్న ఆందోళన కనిపిస్తోంది.

### మొదలు పెట్టిందెవరు.?

తెలంగాణలో తిట్ల పురాణం మొదలు పెట్టింది ఎవరని పరిశీలిస్తే తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నేతగా కేసీఆర్ నాటి ఆంధ్రా పాలకులపై కొంత మొరటు భాష వాడేవారు. ఇందేంటని కొందరు ప్రశ్నిస్తే తెలంగాణ భాష ఇలాగే ఉంటుందని, తెలంగాణలో ఇలాంటి పదాలు కామనే అని సమర్థించుకునే వారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలు కూడా కేసీఆర్‌కు మద్దతుగా నిలిచారు. కానీ, తెలంగాణ సాధించిన తర్వాత, కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. సీఎం హోదాలో హుందాగా మాట్లాడాల్సిన గులాబీ నేత తెలంగాణ ఉద్యమకాలం నాటి భషనే విపక్షాలపై వాడడం మొదలు పెట్టారు. దీంతో తెలంగాణ సమాజం కొత్తలో స్పందించకపోయినా రానురాను కేసీఆర్ భాష స్పృతి మించడంతో నిశితంగా గమనిస్తూ వచ్చింది. ఇలా కేసీఆర్ తిట్లదండకంలో ఛాంపియన్‌గా నిలిచారు.

### తర్వాత విపక్షాలు..

ఇక సీఎం పదవిలో ఉన్న కేసీఆర్ తిట్ల దండకంతో విపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధిస్తుంటే.. ఆ భాషరాని నేతలు సున్నితంగా విమర్శలు చేస్తూ వచ్చారు. ఇలా మాట్లాడితే పార్టీలకు మైలేజీ రాకపోవడంతో జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ అధిష్టానాలు కూడా కేసీఆర్‌కు మాటకు మాట సమాధానం ఇచ్చే నేతలు తెలంగాణలో పార్టీలకు అధ్యక్షులుగా ఉండాలని భావించాయి. ఈ క్రమంలో బీజేపీకి బండి సంజయ్‌ని, కాంగ్రెస్‌కు రేవంత్‌రెడ్డిని అధ్యక్షుడిని చేశాయి. ఈ ఇద్దరు నేతలూ భాషలో, తిట్ల దండకంలో కేసీఆర్‌ను ఫాలో అయ్యారు. కేసీఆర్ ఒక్క మాట అంటే రివర్స్‌గా రెండు మాటలు ఎక్కువే అనడం మొదలు పెట్టారు.

### కేసీఆర్ తిట్ల దండకం ఇలా..

భాష విషయంలో హుందాగా వ్యవహించాల్సిన ముఖ్యమంత్రి కేసీఆరే నాడు ఇష్టానుసారం మాట్లాడారు. చేతగాని దద్దమ్మ, గాడిద కొడుకు, మగతనం, ఏంపీకడానికి, దుర్మార్గులు, బుట్ట చోర్‌గాళ్లు, చిల్లరగాళ్లు, కిరికిరిగాళ్లు కిరాయిగాళ్లు, మెడను నాలుగు ముక్కలు చేస్తా, తలకాయ ఆరు వక్కలు చేస్తా, నాకొడుకా, బేవకూఫ్, లంగ మాటలు, కఉక్కల కొడుకులు, ఇజ్జత్ మానం ఉందా నాలుక చీరేస్తాం, తలకాయ లేనోడు వంటి పదాల ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడారు. కేటీఆర్ కూడా తానేం తక్కువ కాదన్నట్లు చిల్లర నాయాళ్లు, డఫర్ నాయకుళ్లారా, బఫూన్ నాయకుళ్లారా, లుచ్చా, లఫూట్, లోఫర్ వంటి పదాలు వాడారు.

### ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూడా..

ఇక నాడు పీసీసీ చీఫ్‌గా, నేడు సీఎంగా రేవంత్‌రెడ్డి కూడా తిట్ల దండకంలో ఎక్కడా తగ్గడం లేదు. ఆవేశ పూరిత ప్రసంగాలతో తరచూ చెప్పు తీసుకుని పండ్లు రాలగొట్లాలె సిగ్గు శరం, చీము నెత్తురు ఉందా, సన్నాసి, బొంద పెట్టాలి. తొక్కుతం, కుక్కలు, నక్కలు, దండుపాళ్యం బ్యాచ్, ఫాంహౌస్ స్టార్, డ్రగ్స్ స్టార్, లిక్కర్ స్టార్, వెన్నుపోటు స్టార్ బందిపోటు స్టార్ వంటి పదాలు వాడుతున్నారు. నాడు సీఎంగా కేసీఆర్ భాషను తప్పు పట్టిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు తాను సీఎం అయ్యాక కూడా అదే భాష వాడుతున్నారు. సీఎం హెూదారు మర్చిపోయి మాట్లాడుతున్నారు. చిప్ప కూడుతు తినిపిస్తం అంటూ పదే పదే విమర్శిస్తున్నారు. మొత్తంగా ఇలా తెలంగాణ రాజకీయాల్లో తిట్ల దండకం పోటీ కొనసాగుతోంది. విమర్శకు ప్రతివిమర్శ చేయడం అటుంచితే నువ్వు తిడితే నేను పడతానా అన్నట్లు నేతలు వ్యవహరిస్తున్నారు. నీదేం భాష అంటే నీదేం భాష అని విమర్శిస్తున్నారు కానీ, భాష మార్చుకునేందుకు ఎవరూ ప్రయత్నం చేయడం లేదు.

# ప్రపంచ క్యాన్సర్ రాజధానిగా భారత్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారతదేశంలో ఆరోగ్య పరిస్థితిపై తాజాగా వెలువడిన 'హెల్త్ ఆఫ్ ది నేషన్' అనే అపోలో హాస్పిటల్స్ నివేదిక ఆందోళన కలుగజేస్తోంది. దేశంలో క్యాన్సర్, మధుమేహం, హైపర్ టెన్షన్, హృద్రోగం, మానసిక సమస్యల వంటి అసాంక్రమిక వ్యాధులు గణనీయంగా పెరుగుతున్నాయని పేర్కొంది. అందులో ముఖ్యంగా క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని పేర్కొంది. గ్లోబల్ రేట్లతో పోలిస్తే భారతదేశంలో క్యాన్సర్ గణనీయంగా పెరుగుతుండడం ముఖ్యంగా ఆందోళనకరమని, భారతదేశాన్ని 'ప్రపంచంలోని క్యాన్సర్ రాజధాని'గా మార్చిందని పేర్కొంది. అలాగే పలు అసాంక్రమిక వ్యాధులు చిన్న వయసులోనే తలెత్తున్నాయనీ దీనిని నివారించటానికి తక్షణం చర్యలు చేపట్టాలని సూచించింది. క్యాన్సర్ విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొందనీ, ఇతర దేశాలతో పోల్చితే భారత్‌లో క్యాన్సర్ బారిన పడుతున్న వారి సగటు వయసు చాలా తక్కువగా ఉండటం ఆందోళనకరమని తెలిపింది. భారతదేశంలో సంభవించే అత్యంత సాధారణమైన క్యాన్సర్‌లు మహిళల్లో రొమ్ము, గర్భాశయం, ఓవ్రీ క్యాన్సర్ కాగా పురుషులలో ఊపిరితిత్తులు, నోరు కాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, మధ్యస్థ వయస్సు ఉన్న పురుషులలో క్యాన్సర్ నిర్ధారణ ఇతర దేశాల కంటే తక్కువగా ఉందనీ, అయినప్పటికీ భారతదేశంలో క్యాన్సర్ స్క్రీనింగ్ రేట్లు చాలా తక్కువగా ఉన్నాయని

6లో

## జగన్ కుంభకర్ణుడు, ఇప్పుడే నిద్రలేచాడు

### - వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

6లో



# మాధవీ లతపై మోదీ ప్రశంసలు

## - అందరూ ఆ ప్రోగ్రాం చూడాలన్న ప్రధాని



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా ప్రత్యేకత చాటుతున్న కొంపెల్ల మాధవీ లతను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ మేరకు మోదీ మాధవీ లతపై ఎక్స్ లో ఓ పోస్టు చేశారు. మాధవీ లత ఇటీవల ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొనగా.. దాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఆ టీవీ కార్యక్రమంలో మాధవీ లత పంచుకున్న విషయాలు ఎంతో ప్రత్యేకమైనవతి ప్రధాని మోదీ కొనియాడారు. మాధవీ లత ఆలోచనల్లో లాజిక్ తో (తర్కం) పాటు అభిరుచి (ప్యాషన్) కూడా ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల కోసం ఆమెకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాక, మాధవీ లత పాల్గొన్న టీవీ షోను అందరూ చూడాలని పిలుపు ఇచ్చారు. అందులో ఎన్నో పనికొచ్చే అంశాలు ఉన్నాయని ఆ షో పున:ప్రసారాన్ని అందరూ తప్పకుండా చూడాలని మోదీ కోరారు.



# జగన్‌కు ఓటేస్తే పథకాలు కొనసాగింపు, చంద్రబాబుకు వేస్తే ముగింపు

## - చంద్రబాబు ఆలోచనలు ఎప్పటికీ పాతాళంలోనే ఉంటాయి
## - అవ్వాతాతలను చంపిన నరహంతకుడు చంద్రబాబు

**కనిగిరి (ప్రశ్న న్యూస్)** 'జగన్‌కు ఓటు వేస్తే సంక్షేమ పథకాల కొనసాగింపు.. చంద్రబాబుకు కనుక ఓటేస్తే పథకాలకు ముగింపు. చంద్రబాబు దారి ఎప్పుడూ అడ్డదారే. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకొచ్చేది వెన్నుపోట్లు, మోసం, అబద్ధాలు, కుట్రలు' అని ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర పదో రోజు ప్రకాశం జిల్లాలో

6లో



## కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత

### - సాయన్న ఫ్యామిలీకే ఛాన్స్

6లో



# టార్గెట్ 14

## - రేవంత్ రెడ్డి వ్యూహమిదేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు బీఆర్ఎస్,బీజేపీలు 17 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించగా ఇక అధికార కాంగ్రెస్ మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వలె ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మెజార్టీ సీట్లు సాధించడమే లక్ష్యంగా హస్తం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. దశలవారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ కాంగ్రెస్ అధిష్టానం కనీసం 14 స్థానాల్లోనైనా విజయకేతనం ఎగరేయాలని కసరత్తులు చేస్తోంది. ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించినా అధిష్టానం గెలుపు కోసం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను నియమించింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ ఆదేశాల మేరకు పార్లమెంట్ నియోజకవర్గాలకు మంత్రులు, సీనియర్ నేతలను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. 17 లోక్‌సభ స్థానాలలో కనీసం 14 స్థానాల్లో గెలవాలని తెలంగాణ కాంగ్రెస్ టార్గెట్‌గా పెట్టుకుంది.

6లో

# కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ నీతి

## - బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. ఓవైపు లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుంటే మరోవైపు బీఆర్ఎస్ పార్టీలోని నేతలు ఒకరి తర్వాత ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. ఇప్పటికే పలువురు సిట్టింగులు కాంగ్రెస్ కండువా కప్పుకోగా తాజాగా భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా తనదైన శైలిలో స్పందించారు. కాంగ్రెస్ పార్టీది పూర్తిగా ద్వంద్వ నీతి

6లో

# ముందు గొడ్డలి వస్తుంది, ఆ తర్వాత జగన్ వస్తాడు

- కృష్ణా జిల్లా పెనమలూరులో చంద్రబాబు ప్రజాగళం సభ
- జగన్ ఫ్యాన్ ఆగిపోయిందంటూ వ్యంగ్యం
- గొడ్డలిని సింబల్ గా పెట్టుకోవాలని ఎద్దేవా
- వచ్చే ఎన్నికలతో శని వదిలిపోతుందని వ్యాఖ్యలు



**కృష్ణా (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు కృష్ణా జిల్లా పెనమలూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ, సీఎం జగన్ పై వ్యంగ్యం ప్రదర్శించారు. జగన్ నిన్న జాతీయ రహదారిపై ప్రయాణించినా సరే చెట్లు నరికేశారని ఆరోపించారు. జగన్ వస్తున్నాడంటే ముందు గొడ్డలి వస్తుంది, ఆ తర్వాత జగన్ వస్తాడు అని ఎద్దేవా చేశారు. జగన్ ఫ్యాన్ తిరగడం మానేసింది

6లో

# కాంగ్రెస్‌లో చేరిన తెల్లం వెంకట్రావు

## - రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం గూటికి చేరారు. తాజాగా, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి సమక్షంలో హస్తం గూటికి చేరారు. మంత్రి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వెంకట్రావుతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు కీలక నేతలు కాంగ్రెస్ లో చేరారు. కాగా,

6లో

## విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**పుట్ట మధు వ్యాఖ్యలపై మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్ ఆగ్రహం**



**మంథని (ప్రశ్న న్యూస్)**పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్టమధుకర్ రైతు నిరసన కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్. యూత్ కాంగ్రెస్ మంథని మండల్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ గార్లు మండిపడ్డారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. జడ్పీ ఛైర్మన్ కు దుద్దిళ్ల కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదన్నారు. పుట్ట మధుకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.రైతురుణ మాఫీ పూర్తిగా జరగక,అధికవర్షలకు నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వక అనేక రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పంటలు ముగితే రాజగృహలో పడుకున్న పుట్టమధుఅధికారం కోల్పోయి మరోసారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు.నీటికోరతకు గతప్రభూత్వ పాపమని శ్రీధర్ బాబు చిన్న కాళేశ్వరంతోపాటు లిఫ్ట్ ద్వారా మంథని ప్రాంతానికి నీరు అందించే ప్రణాళిక సిద్ధం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలు శివ, మంథని సత్యం, కిషన్ జీ, ఐలి శీను, శ్రీరాంభట్ల శీను వాస్,మలహర్ రావు, పాపారావు, తంగళ్ళపల్లి జగదీష్ పెరవేన లింగయ్య, పెంటరిరాజు, ఎరుకల రమేష్, అక్కపాక సది, పర్షవేన మోహన్,గొళ్ళపల్లి శీను ,రాజేశ్వర్ రావ్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మానవ జీవిత లక్ష్యం ఏమిటి



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామంలో సత్యసాయి సేవా సంస్థ సవివరంగా భక్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు డాక్టర్ కె శ్రీనివాస్, గ్రామ సేవామహా యజ్ఞం స్టేట్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, జిల్లా బాలవికాస్ ఇన్చార్జి మంజుల, జిల్లా ఆధ్యాత్మిక విభాగం మహిళ కోఆర్డినేటర్ కుసుమ సాయిరాం, సత్య సాయి ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ ఈశ్వర్, ధర్పల్లి సమితి ప్రతినిధి చిలుక శంకర్, పుష్ప లత, భాస్కర్, విఠల్, శ్రీనివాస్, సత్య నారాయణ, మహిపాల్, వినిత, జ్యోతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మండలం కన్నాల గ్రామంలో పర్యటించిన ఐటీ. పరిశ్రమలు. శాసనసభ వ్యవహారాల శాఖ.మంత్రి శ్రీధర్ బాబు పలు కుటుంబాలను పరామర్శించారు వీరిలో కొండ లచ్చయ్య గౌడ్ గారి తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులని మాజీ సర్పంచ్



పోయిల రాజయ్య తల్లి ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులను గుడిస రాజయ్య తల్లి ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులను యాక్సిడెంట్ లో మృతి చెందిన ఉడుత చంద్రయ్య కుటుంబ సభ్యులని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తూ మనోధైర్యం కల్పించారు మంత్రి వెంట మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి మంథని మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాదు చిదురాల దామోదర్ రెడ్డి తోకల మల్లేష్ కావట్టి భూమయ్య రామ్ రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి టిడిపి పార్టీలోకి 91 92 యువకార్యకర్తలు చేరిక



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో నందు విశాఖ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ , జనసేన , బీజేపీ , పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు సమక్షంలో 92 వార్డ్ చెందిన టీడీపీ నాయకులు దాడి రమేష్ నాయుడు , మూర్తి పట్నాయక్ ఆధ్వర్యంలో టీడీపీ లో చేరిన యువత ఈ సందర్భంగా గణబాబు యువకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మరియు 91 వార్డ్ ప్రాంతానికి చెందిన యువత , జనసేన యువకులు గణబాబు కి తమ మద్దతును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు నారిపిన్ని సత్తిరాజు , మరియు గరికన వీరబాబు, శ్యాం,గరికిన ప్రకాష్, సతీష్, రాజు, నాయడు మొదలగున్నవారు పాల్గొన్నారు.

## దక్షిణం లో మార్కెట్ల అభివృద్ధికి ఎంతో శ్రమించాం

**- ఆ అభిమానమే మళ్ళీ నన్ను గెలిపిస్తాయి**

**- 29వార్డులో మార్కెట్ ను సందర్శించిన వాసుపల్లి**



**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో ఉన్న చేపల మార్కెట్లు, కూరగాయల మార్కెట్ల వర్తకులు గెలిచి వచ్చిన మాదిరిగా తననీ ఆహ్వానించడం గతంలో చేసిన సేవలేనని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గర్వంగా తెలిపారు. 29వ వార్డు వైసిపి అధ్యక్షుడు పీతల వాసు ఆధ్వర్యంలో దండు బజార్ మార్కెట్ సందర్శించారు. వర్తకులను వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. మీరు చేసిన సేవలు, జగనన్న అందించిన ఆర్థిక సాయం మరువలేనివని మార్కెట్ వర్తకులు వ్యాపారులు గణేష్ కుమార్ కు మద్దతు తెలిపారు. తప్పకుండా మీరే మళ్లీ మా ఎమ్మెల్యే అంటూ వారంతా జై కొట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులు నీలాపు లక్ష్మీ,కోరాడ సురేష్,బెవర మహేష్, అడపా శివ,అరుగుల రాజు,తమ్మినేని శ్రీనివాస్, నేపాల్ రాజు, ఊటగెడ్డ సంతోష్, కనకల రాజు, ఆకుల శ్యామ్ కుమార్, జయంతి, వడ్డాది శివ, ఆరెంజ్ శ్రీను, నమ్మి భరత్, పడా ల సూర్య,. కుమార్, చలమరెడ్డి చిన్నారావు పాల్గొన్నారు.

## 90వ వార్డులో జోరుగా సాగుతున్న ఉమ్మడి టిడిపి ఎన్నికల ప్రచారం



**విశాఖపట్నం ( ప్రసన్న న్యూస్ )** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలో ఆదివారం నాడు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి పశ్చిమ అభ్యర్థి గణబాబు ప్రచారంలో భాగంగా 90వ వార్డులో గల గవర వీధి,రెడ్డి వీధి ,గొల్లవీధి పాదయాత్ర చేశారు, ప్రచారంలో మహిళలు యువత అత్యధికంగా పాల్గొని వారితోపాటు నడుస్తూ ఘన నిరాజనం పలికి హారతులు ఇచ్చారు. అదేవిధంగా ప్రచారంలో స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం, తెలుగుదేశం జనసేన బ.జ.పా కూటమి వల్ల ఓటింగ్ ఏకపక్షం అన్న జనం, అలాగే స్థానికేతర వద్దు – స్థానికుడే ముద్దు అని అక్కడ వచ్చిన నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి గణబాబు బీ.సీ డిక్లరేషన్ మరియు సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి వివరించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా గణబాబు ని విశాఖ పార్లమెంట్ ఎం.పీ అభ్యర్థిగా ఎం. భరత్ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజారిటీతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 90వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, బి.జె.పి పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ దాడి రమేష్, 90 వార్డు అధ్యక్షులు ఎలమంచిలి ప్రసాద్, జిల్లా నాయకులు మల్ల అప్పారావు , నరవ అనూష, 90 సెక్రటరీ కె కే , యువ నాయకులు అరుణ్, నాయుడు, కర్బుజ్జి రమణ, విశాఖ పార్లమెంట్ కార్యదర్శి దాసరి శివశంకరరావు, బిజెపి వార్డు ప్రెసిడెంట్ పురుషోత్తం పటేల్, జ్యోతి, జనసేన వార్డ్ ప్రెసిడెంట్ జగన్, నరవ పైడ్రాజు, పాసర్ల సీతారాం, నర్సింగరావు, పట్నాయక్, జ్యోతి, వల్లి రెడ్డి శ్రీను, గౌరీష్, రెడ్డి, మల్ల చిన్న అప్పారావు, తెలుగుదేశం,జనసేన, బిజెపి కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వ పతానానికి కౌంట్‌డౌన్ షురూ : ఆప్

ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ఆప్ నేత, ఢిల్లీ మంత్రి సౌరవ్ భరధ్వాజ్ పేర్కొన్నారు. మోదీ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెల్లుబుకుతోందని అన్నారు. దేశ రాజధానిలో తాము ఎన్నుకున్న సీఎంను కాషాయ పాలకులు జైల్లో పెట్టిన తీరు పట్ల ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. బీజేపీ కార్యకర్తలు సైతం కేజ్రీవాల్ అరెస్ట్‌ను జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఆప్ తిరిగి 2012 నాటి ఊపును అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రజలు ముందుకొచ్చి పాటలు పాడుతున్నారని, ఆప్ హవాను ఈ వాతావరణం కండ్లకు కడుతోందని పేర్కొన్నారు. ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం జంతర్ మంతర్ వద్ద ఆప్ శ్రేణులు సామూహిక నిరాహార దీక్ష చేపట్టాయి.ఇక రాజకీయ బల ప్రదర్శనకు ఇది సమయం కాదని, నియంతలకు వ్యతిరేకంగా గట్టి సందేశం పంపాల్సిన సందర్భమిదని పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్ అన్నారు. భగత్ సింగ్ స్వేచ్ఛా వాయువులను మనకు అందిస్తే ఇప్పుడు ఆ స్వేచ్ఛ పెను ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

## బెహర ఆధ్వర్యంలో 91వ వార్డు బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం



**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం లో ఆదివారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా 91 వ వార్డు బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఓటర్ లను పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ని, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కాలనీవాసులు బెహరా భాస్కరరావు ని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 91వ వార్డు కాలని ప్రెసిడెంట్ పలివళ శంకార రావు,సెక్రెటరీ చెంగర రావణ,క్యాషియర్ చెంగర శ్రీను, కడితి రాజు,పలివళ రాము మరియు కాలని ప్రజలు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లే అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, గ్రామ కమిటీ ఆలయ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, గృహసారథులు వివిధ అనుబంధ సంస్థల మహిళలు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ రవిశంకర్ చేతుల మీదగా ప్రసంస పత్రం




**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నంలో ఆదివారం నాడు అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ %ఁ% అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ %ణతీ%.ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., అధ్వర్యంలో నగర పోలీసు సిబ్బందికి సైబర్ క్రైమ్ పై వర్క్ షాప్ ను రెండు రోజుల(06/04/2024,07/04/2024) పాటూ నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించడం జరిగినది. ప్రస్తుత కాలంలో సమాజం సాంకేతికముగా ఎంత అభివృద్ధి సాధిస్తున్నదో , సైబర్ క్రైమ్ కూడా అంతే వేగముగా విస్తరిస్తున్నది, సీపీ ప్రత్యేక దృష్టి సారించి నగర పోలీసు శాఖ సైబర్ క్రైం ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, సైబర్ క్రైమ్ కేసుల విచారణ, మరియు సత్వర పరిష్కారాల దిశగా అత్యాధునిక సైబర్ ల్యాబ్ ఏర్పాటు తో పాటూ, ప్రతీ పోలీస్ స్టేషన్ నందు ఈ అత్యాధునిక సాంకేతికతను వినియోగించే నేర్పు కలిగేలా ఈ రెండు రోజుల వర్క్ షాప్ లో శిక్షణ ఇవ్వడం జరిగినది. విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల ప్రతీ పోలీస్ స్టేషన్ నుండి 90 కి పైగా సిబ్బందిని ఎంపిక చేసి, ఈ వర్క్ షాప్ నందు సిబ్బందికి ప్రస్తుతం నమోదవుతున్న సైబర్ క్రైమ్ తీరును వివరించి, సైబర్ క్రైమ్ నివారణ కొరకు నగర పోలీసు శాఖ ప్రత్యేకముగా కొనుగోలు చేసిన కొత్త సాంకేతిక సాఫ్ట్ వేర్ ల వినియోగం శిక్షణ ఇవ్వడం, CDR. IPDR, TOWER DUMP ANALYSIS, SOCIAL MEDIA FRAUD INVESTIGATION, BASIC KNOWLEDGE ON POLICE CYBER CRIMES, NCRP PORTAL తదితర టెక్నాలజీల పై పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగినది. ఆదివారం సాయంత్రం వర్క్ షాప్ నందు పాల్గొన్న అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి, మొదటి మూడు స్థానాలు వచ్చిన వారికి సీపీ ప్రశంసా పత్రాలు అందజేసి, అనంతరం వర్క్ షాప్ లో పాల్గొన్న అందరికీ సర్టిఫికేట్లను అందజేశారు, సీపీ మాట్లాడుతూ మొదటగా వర్క్ షాప్ నందు నేర్చుకున్న అంశాలను సిబ్బందితో చర్చించారు, సైబర్ క్రైమ్ కేసుల విషయంలో మీరు మరింత ప్రతిభ కనబరుస్తూ కేసులకు కళ్లెం వేయాలని, తద్వారా నగర పోలీసు శాఖతో పాటూ, మీకు కూడా తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు, వర్క్ షాప్ నందు నేర్చుకున్న అంశాలను ఫీల్డ్ లెవెల్ లో పూర్తి గా వినియోగించాలని, ఎప్పటికప్పుడు అవసరమైన విషయాలను సైబర్ ల్యాబ్ కు వచ్చి నేర్చుకోవాలని, అవసరం మేరకు ఆన్లైన్ కోర్సులు కూడా చేయాలని సూచించారు.అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ %ఁ% అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ %ణతీ%.ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., నగర ప్రజలు సైబర్ క్రైం భారిన పడకుండా తగు అవగాహన కార్యమాలు చేపట్టడం తో పాటూ , సిబ్బందికి సైబర్ క్రైం పై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహణా, సైబర్ క్రైమ్ కేసుల సత్వర పరిష్కారానికి నగర పోలీసు శాఖ ప్రత్యేకముగా కొత్త సాంకేతిక సాఫ్ట్ వేర్ కొనుగోలు వంటి వినూత్న చర్యలను చేపట్టడం పట్ల పోలీసు శాఖతో పాటూ నగర ప్రజలు తమ హర్షం తెలియజేశారు.

## పదేండ్ల నిజమైన పాలనకు.. వంద రోజుల అబద్దాల పాలనకు యుద్ధం ఇది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



కరీంనగర్ కదన కుతూహలం మే 13 వరకు కొనసాగాలని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. కారు గుర్తుపై ఓటు వేసే వరకు ఇదే జోష్ ఉండాలన్నారు. కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన పార్లమెంటరీ యుద్ధ భేరీ సదస్సు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసులకు బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ భయపడరని స్పష్టంచేశారు. కరీంనగర్ ఎంపీగా వినోద్‌కుమార్ గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎందరో మహనీయుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఆత్మగౌరవంతో బతుకుతున్నామని చెప్పారు. పదేండ్ల నిజమైన పాలనకు.. వంద రోజుల అబద్దాల పాలనకు యుద్ధం ఇది అని తెలిపారు. 100 రోజుల్లో 200 మంది రైతులు మరణిస్తే ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధికి ఓటేయ్యాలని కోరారు. కరీంనగర్‌కు ఎంపీగా బండి సంజయ్ ఏం చేశాడో ప్రజలు ఆలోచించాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలోనే కరీంనగర్‌లో నిజమైన అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్నప్పుడే కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తీసుకొచ్చారని గుర్తుచేశారు. గత ఎన్నికల్లో బండి సంజయ్‌ను ఎంపీగా గెలిపిస్తే.. కరీంనగర్‌కు పైసా తీసుకురాలేదని విమర్శించారు. వినోద్ కుమార్ మళ్లీ గెలిస్తే కరీంనగర్ నియోజకవర్గానికి నిధులు తీసుకొస్తారని చెప్పారు. ప్రశ్నించే గొంతు పార్లమెంటుకు వెళ్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

# ఆరోగ్య భద్రతకే చేతుల శుభ్రత



అనేక వ్యాధులు త్రాగే నీటి శుద్ధత, పీల్చే గాలి నాణ్యత మరియు కడిగిన చేతులు పరిశుభ్రతల మీదనే ఆధారపడి ఉంటాయి. ప్రస్తుతం 40 శాతం ప్రపంచ జనాభా చేతి శుభ్రతకు దూరంగా ఉంటూ అనేక నివారించగల వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారని తేలింది. చేతుల పరిశుభ్రతతో ముగ్గురిలో ఒకరిని డయేరియా మరియు ఐదుగురిలో ఒకరిని శ్వాస సంబంధ వ్యాధులను అరికట్టవచ్చని నిపుణులు అంటున్నారు. చేతి శుభ్రతతో 23 – 40 శాతం మందికి డయేరియా మరియు 29 – 57 శాతం జీర్ణనాళ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చు. డయేరియా వ్యాధిగ్రస్థుల్లో 58 శాతం మందిలో రోగనిరోధకశక్తి బలహీనపడిందని అంచనా వేశారు. హాండ్ వాష్‌తో జనాభాలో 16 – 21 శాతం మందికి శ్వాసకోశ సంబంధ వ్యాధులు నిరోధించబడతాయి. కోవిడ్–19 కల్లోలంలో కొట్టుమిట్టాడుతున్న ప్రపంచ మానవాళికి కరోనా విధించిన నవ్య జీవనశైలిలో చేతుల శుభ్రత అతి ముఖ్యమైనదిగా చెప్పబడింది. చేతుల శుభ్రత ప్రాముఖ్యతను, అది చేసే మేలును ప్రచారం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రతియేటా 15 అక్టోబర్ రోజున "గ్లోబల్ హాండ్ వాషింగ్ డే (ప్రపంచ చేతి శుభ్రత దినం)" పాటించుట జరుగుతోంది. ప్రపంచ చేతి శుభ్రత దినం–2020 అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా ఐక్యరాజ్యసమితి 'హాండ్ హైజీన్ ఫర్ ఆల్ (అందరికీ చేతుల శుభ్రత)'ను నినాదంగా తీసుకొని సామాన్య ప్రజలకు వివరించుట జరుగుతున్నది. నిరక్షరాస్యత, అధిక జనాభా, పేదరికం వంటి సమస్యలతో సతమతం అవుతున్న భారతీయులకు చేతుల పరిశుభ్రత పట్ల అవగాహన లేని కారణంగా అనేక వ్యాధులు ప్రబలడం సర్వసాధారణం అవుతున్నది. నేడు కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు నిరంతరం చేతులు శుభ్రం చేసుకోవడం కనీస అవసరం అయ్యింది. 2008లో ప్రారంభమైన గ్లోబల్ హాండ్ వాషింగ్ డే సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు, పౌరసమాజంలో చేతులు కడిగే సక్రమ పద్ధతులను విస్తృత ప్రచారం చేయవలసి ఉంది. చేతులు శుభ్రం చేసుకునే పద్ధతి, వాడవలసిన సబ్బు, శుభ్రత లేమితో సంక్రమించే వ్యాధుల పట్ల స్పష్టత తేవడానికి ఈ సందర్భం ప్రత్యేకంగా ఉపయోగపడాలి. బయటి నుండి ఇంటిలోకి చేరగానే చేతులను శుభ్రం చేసుకోవాలి. చేతుల శుభ్రతకు కనీసం 20 సెకన్ల సమయం ఇవ్వాలి. తుమ్మిన, దగ్గిన ప్రతిసారి చేతులు శుభ్రం చేసుకునే అలవాటు మంచిది. బయట పలు వస్తు ఉపరితలాలు మరియు కరెన్సీ తాకే వారు తప్పక చేతులను కడుక్కోవాలి. రోగులకు సహాయం చేసే వారు అత్యంత జాగ్రత్తగా హాండ్ వాష్ చేసుకోవాలి. భోజనం లేదా ఫలహారం చేసే ముందు మరియు తరువాత చేతుల శుభ్రత అవసరమని గుర్తుంచుకోవాలి. టాయిలెట్స్, చెత్త చెదారాన్ని ముట్టినపుడు, జంతువులను తాకినపుడు, ఇల్లు చేరినపుడు, పిల్లలను తాకేటపుడు, చేతుల అపరిశుభ్రంగా ఉన్నపుడు, వంటకు ముందు తరువాత, గాయాలను తాకిన తరువాత, జంతు మలమూత్రాలను తాకినపుడు, ముక్కు చీదిన తరువాత తప్పక హాండ్ వాష్ చేసుకోవాలి. హెపటైటిస్, ఫుడ్ పాయిజనింగ్, డయేరియా లాంటివి అపరిశుభ్ర చేతుల వల్ల వస్తాయని అంటున్నారు. భారత్‌లో 10 మిలియన్ల మంది అపరిశుభ్ర ఆహారం తీసుకున్న కారణంగా వచ్చాయని నివేదికలు తెలుపుతున్నాయి.

భారతీయుల జీవనవిధానంలో చేతులతో భుజించడం అలవాటు ఉంది. అందువల్ల చేతులు అపరిశుభ్రతగా ఉన్నటైతే వ్యాధులు రావడం ఖాయం అని మరువరాదు. సర్వే వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా 1.8 మిలియన్ల 5 ఏళ్ళలోపు పిల్లలు న్యుమోనియా మరియు డయేరియా సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారని విశ్లేషించారు. చేతులకు ఇరువైపుల, వేళ్ల మధ్య, మణికట్టు, అరచేయి, బొటనవేలు, గోర్ల భాగాలను సబ్బు (బార్ లేదా లిక్విడ్ సోప్) నురగతో ట్యాప్ వాటర్‌తో కడగడం సర్వదా అత్యవసరాని తెలుసుకోవాలి. పాత్రల్లో నిలువ ఉంచిన నీటి కన్న ప్రవహించే నీటితో హాండ్ వాష్‌చేసుకోవడమ మంచిదని తెలుసుకోవాలి. చేతులు కడిగిన వెంటనే శుభ్రమైన టవల్ లేదా గుడ్డ లేదా టిష్యూ పేపర్‌తో ఆరిపోయేలా తుడుచుకోవాలి. టవల్ పరిశుభ్రంగా లేని యెడల చేతులు శుభ్రంగా కడిగిన ప్రయోజనం శూన్యమని తెలుసుకోవాలి. ప్రయాణంలో 60 శాతం ఆల్కహాల్ కలిగిన సానిటైజర్‌ను వాడడం మంచిది. భోజనం శుభ్రంగా ఉండడంతో పాటు త్రాగు నీరు, పీల్చే గాలి మరియు తినే చేతులు కూడా పరిశుద్ధతతో ఉంటేనే మనకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకుందాం. చేతులను శుభ్రంగా కడుగుదాం, వ్యాధుల నుండి రక్షణ పొందుదాం.

# హైబీపీ తగ్గాలంటే.. ఇవి తినాల్సిందే



ప్రపంచంలో అత్యధిక మందిని ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యల్లో హైబీపీ కూడా ఒకటి. ఒత్తిడి, ఆందోళన, గుండె జబ్బులు, మద్యం అధికంగా సేవించడం.. తదితర అనేక కారణాల వల్ల చాలా మందికి హైబీపీ వస్తుంటుంది. అయితే కింద తెలిపిన సహజ సిద్ధమైన పదార్థాలను నిత్యం ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా హైబీపీ సమస్య నుంచి బయట పడవచ్చు. మరి ఆ ఆహార పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..! దాల్చినచెక్కలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దీన్ని నిత్యం ఆహారంలో భాగం చేసుకుంటే హైబీపీ తగ్గుతుంది. తేనె, దాల్చినచెక్క పొడిని నిత్యం ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుంటే హైబీపీతోపాటు పీసీవోడీ, డయాబెటిస్ సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే అధిక బరువు కూడా తగ్గుతారు. అవిసె గింజెల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి హైబీపీని కంట్రోల్ చేస్తాయి. అలాగే ఈ గింజల వల్ల ఇతర అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అవిసెగింజలను అలాగే తినవచ్చు. లేదా పొడి చేసుకుని మజ్జిగ, ఫ్రూట్ సలాడ్ వంటి వాటిలో కలుపుకుని కూడా తినవచ్చు. యాలకులను నిత్యం ఆహారంలో భాగం చేసుకోడం ద్వారా హైబీపీకి చెక్ పెట్టవచ్చు. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. అలాగే వీటిలో ఉండే ఫైబర్ మన శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.లి వెల్లుల్లి హైబీపీని తగ్గించడంలో అమోఘంగా పనిచేస్తుంది. నిత్యం ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలను పచ్చిగా తినడం వల్ల హైబీపీ, కొలెస్ట్రాల్ తగ్గుతాయి. గుండె సమస్యలు రాకుండా ఉంటాయి.

# టీనేజర్ల చేతుల్లో సిగరెట్ కనిపించిందా..

## - అయితే ఏం చేయాలంటే..- విషపు పడగ నీడ



ఇప్పుడు నేషనల్ మీడియాలో హాట్ టాపిక్ డ్రగ్స్. బాలీవుడ్ నటులంతా దాదాపు ఈ వలలో ఉన్నారని చెబుతున్నారు. ఓ మూడేళ్ల కింద టాలీవుడ్ లోనూ ఇదే కలకలం రేగింది. అయితే డ్రగ్స్ అనగానే అదేదో మనకు సంబంధించని వ్యవహారం అనీ మన పిల్లలదాకా అది చేరదు అని అనుకుంటే మాత్రం పప్పులో కాలేసినట్టే.సిగరెట్ ఒక టీనేజర్ చేతిలో ఉంటేనే బాధపడే మనం చాలా సింపుల్ గా అతని చేతిలోకి వీడ్ దట్టించిన సిగరెట్ చేరుతోంది అని తెలుసుకుంటే మాత్రం కాస్త భయపడాల్సిందే. ఒక్కసారి మనం సేఫ్ గానే ఉన్నాం అన్న భ్రమల్లోంచి బయటికి వస్తే గంజాయి అనే మత్తు మందు పిల్లల చేతుల్లోకి కూడా వస్తోందన్న చేదు నిజాన్ని అంగీకరించక తప్పదు.డ్రగ్స్ మాఫియాపై ప్రభుత్వాలు, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా చైతన్యం కలిగిస్తున్నా మారుమూల ప్రాంతాల్లో కూడా గంజాయి భూతం యువతను పట్టి పీడిస్తోంది. స్టూడెంట్లు జీవితాలను మత్తులో ముంచేస్తోంది. తెలుగు రాష్ట్రాలలోని అడవి ప్రాంతాలు, అంతర రాష్ట్ర సరిహద్దు జిల్లాల్లో గంజాయి మాఫియా బలంగానే ఉంది. మెట్రో పాలిటన్ సిటీస్ వరకే పరిమితమైందనుకున్న డ్రగ్స్ మాఫియా ఇప్పుడు తన వికృత వ్యాపారాన్ని అంతకంతకూ పెంచుకుంటూ పోతోంది. ఆ మాఫియానో, డ్రగ్స్ దందానో మనం ఆపలేం కానీ. మన పిల్లలని కాపాడుకోవటంలో మాత్రం శ్రద్ధ తీసుకోవాల్సింది మనమే.

**నిర్లక్ష్యం వద్దు :** 'మన పిల్లలు అలా కాదులే' అని నిర్లక్ష్యం వద్దు. అలా అని వాళ్లకి అర్థమయ్యేంతగా ఏదో నిఘా కూడా పెట్టొద్దు కానీ. పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులని మాత్రం జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని చెబుతున్నారు. చుట్టూ ఉన్న సొసైటీ ప్రభావం కావచ్చు, ఫ్రెండ్స్ వల్ల కావచ్చు, 'ఒక్కసారి ట్రైచేసి చూద్దాం' అన్న సరదా కావచ్చు, వాళ్లలో ఉండే ఒత్తిడి కావచ్చు కారణం ఏదైనా పిల్లలు మాత్రం గంజాయి అమ్మే ముఠాలకు టార్గెట్ అవుతున్నారు. అందుకే పిల్లల్లో వచ్చే చిన్న మార్పులని గమనిస్తూ ఉండాలి. మామూలుగా ఇలాంటి అలవాట్లలో ఉన్న టీనేజర్లని వాళ్ల బిహేవియర్ లో వచ్చిన కొన్ని మార్పులని బట్టి తెలుసుకోవచ్చు%ా

**ఎలా మానిపించాలి? :** నిజానికి చాలామంది టీనేజర్స్, జాబ్స్ లో ఉన్న వ్యక్తులూ అది చెడ్డ అలవాటు అన్న అవగాహనతోనే ఉంటారు. లోపల మానేయాలని ఉన్నా ఎలా మానేయాలో అర్థం కాని స్థితిలో ఉండిపోతారు.అందుకే అలాంటి లక్షణాలని గమనిస్తే వాళ్లమీద అరవటం, కోప్పడటం కాకుండా ప్రేమగా మాట్లాడే ప్రయత్నం చేయాలి. మత్తు పదార్థాలకి బానిస కావటం అనేది కూడా ఒక మానసిక సమస్య అని అర్థం చేసుకోవాలి. వాళ్లని నేరస్తులుగా కాకుండా బాధితులుగానే చూడాలి. గంజాయి, కొకైన్వంటి మత్తుపదార్థాలను సైకో ట్రోఫిక్డ్రగ్స్‌అని పిలుస్తారు. వీటి వాడకంతో మైండ్లో ఒక రకమైన కిక్వస్తుంది. బ్రెయిన్పై ఈ డ్రగ్స్ప్రభావం ఎక్కువ ఉంటుంది. వీడ్ కి అలవాటు పడ్డ వారు త్వరగా మానుకోలేరు.అలవాటుగా మారితే సిగరెట్, ఆల్కహాల్లాగా చిట్కాలతో మానిపించడం సాధ్యం కాని పని అని డాక్టర్లు చెప్తున్న మాట. కౌన్సెలింగ్ సెంటర్ కి తీసుకుపోవటం తప్ప ఇప్పటికైతే ఇంకో మార్గం లేదు.

**ఇలా తెలుసుకోవచ్చు :** వీడ్ (గంజాయి)తో సాధారణంగా ఈ అలవాటు మొదలవుతుంది. దీనికి అలవాటు పడ్డవాళ్ల కళ్లు కాస్త ఎరుపురంగులో కనిపిస్తూ ఉంటాయి.ఎక్కువగా ఒంటరిగా ఉండటానికి ఇష్టపడుతూ ఉంటారు.గంటల తరబడి ఒంటరిగా ఉండడం, ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయం ఆలస్యంగా లేవటం ఉంటుంది.ఏ పనిలోనూ యాక్టివ్ గా ఉండరు.మాట్లాడే మాటలలో తేడాగా, కాస్తంత తడబడుతూ ఉంటారు. శుభ్రతను ఎక్కువగా పట్టించుకోక మాసిన దుస్తులతో తిరుగుతుంటారు.ఉన్నట్టుండీ ఖర్చులు పెరిగిపోతాయి. డబ్బులు కోసం పదేపదే అడుగుతుంటారు తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తుంటారు. ఏదో ఒక అబద్ధం చెప్పి ఎలాగైనా ఇప్పటికిప్పుడు డబ్బు కావాలి అన్నట్టు ప్రవర్తిస్తారు.అనవసరంగా కోపం తెచ్చుకుంటూ అసహనంగా ఉంటారు. రెగ్యులర్ గా ఇంటికి లేట్ గా రావటం, వచ్చిన వెంటనే ఎవ్వరితోనూ మాట్లాడకుండా గదిలోకి వెళ్ళి నిద్రపోవటం చేస్తారు.ఫ్రెండ్స్ దగ్గర అప్పులు చేస్తారు.

# ప్రణాళికతో 'పని'పట్టండి!



అమ్మకు పనిభారం పెరుగుతున్నది. ముఖ్యంగా ఉద్యోగాలు చేసే తల్లులకు అనుక్షణం భారంగానే గడుస్తున్నది. పైగా పిల్లలు ఇంటి దగ్గరే ఉంటుండటంతో ఇంటిపని, ఆఫీస్‌పని నెట్టుకురావాలంటే ప్రణాళిక అవసరం. ఇంటి దగ్గరే ఉన్నాం కదా! అనే ఫీలింగ్ అన్నింటా ఆలస్యానికి దారితీస్తుంది. చిన్న చిన్న పనులే అయినా.. తర్వాత చూద్దాంలే అనుకుంటే కొండలా పేరుకుపోతాయి. ఆఫీస్‌కు వెళ్తున్నప్పుడు ఎలాగైతే చకచకా పనులు చక్కబెట్టుకునేవారో ఇప్పుడూ అదే పద్ధతిని ఫాలో అయిపోవాలి. పిల్లలకు ఆన్‌లైన్ తరగతులు జరుగుతున్నాయి. బడి వేళకు ఎలాగైతే వారిని సిద్ధం చేసేవారో.. ఇప్పుడూ అదే సమయపాలన కొనసాగించండి. ఏ మాత్రం నిర్లిప్తత వహించినా రోజంతా తికమక అయిపోతుంది. మధ్యాహ్నం అందరూ ఒకేసారి భోజనం చేసేలా ప్లాన్ చేసుకోండి. దీని ద్వారా సమయం కలిసి వస్తుంది. పిల్లలు కూడా స్కూల్ టైమ్ టేబుల్ పాటించేలా చూసుకోండి. ఉరుకులు పరుగులకు ఫుల్‌స్టాప్ పెట్టి.. సాయంత్రం కాసేపు పిల్లలతో సరదాగా గడపండి. పిల్లల చేతికి సెల్‌ఫోన్ ఇచ్చి మీ పనుల్లో పడిపోకుండా... వారికి కొంత సమయం కేటాయించండి. ఆ రోజు చెప్పిన పాఠాల గురించి మాట్లాడండి. ఏమైనా హోమ్‌వర్క్‌లు ఉంటే చేయించండి. పిల్లలకూ ఆనందం కలుగుతుంది. మీకూ పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతగా ఇబ్బంది అనిపిస్తే.. రాత్రి వంటపని మీ ఆయనకు అప్పగించి పిల్లల బాగోగులు మీరు చూసుకోండి. పనుల ఒత్తిడిలో వ్యక్తిగత ఇష్టాలను త్యాగం చేయొద్దు. పదిహేను నిమిషాలైనా నచ్చిన పుస్తకం చదవడమో, మెచ్చిన మ్యూజిక్ వినడమో చేయండి. దీనివల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుంది. నిద్రా సమయాన్ని మాత్రం కుదించుకునే ప్రయత్నం చేయొద్దు. రోజంతా ఉత్సాహంగా సాగాలంటే చిన్న చిన్న వ్యాయామాలు అలవాటు చేసుకోండి. ఉదయం, వీలు కాకపోతే సాయంత్రం అరగంట నడవండి. బయటకు వెళ్లేంత సమయం లేకపోతే డాబా మీదో, వీధిలోనో పచార్లు చేయండి.

# ప్రసవం తరువాత... తగ్గేలా



కొంతమందిలో ప్రసవం తరువాత పిరుదులు, నడుము భాగాల్లో కొవ్వు పేరుకుపోతుంది. ఆ సమస్యని అదుపులో ఉంచాలంటే... గర్భం దాల్చినప్పుడు... ఈ సమయంలో మహిళలు బరువు పెరుగుతారు. ముఖ్యంగా పొట్ట, నడుము చుట్టూ కొవ్వు చేరుతుంది. ఎక్కువ గంటలు కూర్చోవడం, అతిగా ఆహారం తీసుకోవడం వల్ల ఇలా జరగొచ్చు. ప్రసవం తరువాత బరువు తగ్గడం కొంచెం కష్టమైనా... ప్రయత్నిస్తే సాధ్యమే. అప్ డౌన్ స్టెప్... చిన్న బల్లను తీసుకోవాలి. దీనిపై కనీసం ముప్పైసార్లు ఎక్కి దిగాల్సి ఉంటుంది. ఇలా చేస్తే నడుముభాగంలో కొవ్వు తగ్గుతుంది. స్క్వాట్స్... వీటితో తీరైన శరీరాకృతి సొంతమవుతుంది. ముందుగా నిటారుగా నిల్చోవాలి. కాళ్ల మధ్య అడుగు-అడుగున్నర దూరం ఉండేలా చూసుకోవాలి. చేతులను ముందుకు చాచి గాల్లో కూర్చుంటున్నట్లుగా కిందకు కూర్చునే ప్రయత్నం చేస్తూ పైకి లేవాలి. ఇలా కనీసం అరవైసార్లు చేసేందుకు ప్రయత్నించాలి. సైక్లింగ్, నడక, ఈత... కొన్ని గంటలపాటు శరీరం చురుగ్గా ఉండాలంటే సైకిలు తొక్కాలి. నడిచినా, ఈత కొట్టినా బరువు తగ్గడం చాలా సులువవుతుంది. వ్యాయామంతోపాటు... ఆహారంపై దృష్టి పెట్టాలి. ప్రతిరోజూ ఉదయం గోరువెచ్చటి నీరు తాగాలి. టీకి బదులుగా గ్రీన్/లెమన్ టీ తీసుకోవాలి. ఎల్లప్పుడూ వెన్నెముక నిటారుగా ఉండేలా చూసుకోవాలి.

# అల్లం చేసే మేలు



వడ ఇష్టంగా తినాలంటే అంచుకు అల్లం పచ్చడి కావాల్సిందే. చప్పటి ఉప్మా కూడా పంటికిందికి అల్లం రాగానే టేస్టీగా మారిపోతుంది. ఇక అల్లం టీ తాగితే ఉంటుందీ.. ఇలా సిప్ చేయగానే అలా అద్భుతః అనేస్తాం. చుక్క చుక్కలో అల్లం ఫ్లేవర్‌ను ఎంజాయ్ చేస్తూ, చాయ్ ఎక్కడ అయిపోతుందోనని మెల్లమెల్లగా తాగుతాం. జిహ్వకు రుచిని అందించే అల్లం.. శరీరానికి కావాల్సినంత మేలు చేస్తుంది. అల్లంలో నీటి శాతం ఎక్కువ. కార్బోహైడ్రేట్లు, ఫైబర్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్–సి ఇలా శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ అల్లంలో ఉన్నాయి. రోగనిరోధకశక్తిని పెంచి ఇన్‌ఫెక్షన్లను ఎదుర్కొంటుంది. అల్లంలో యాంటీవైరల్, యాంటీబ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి అలర్జీలను దూరం చేస్తాయి. జలుబు, దగ్గును తగ్గిస్తాయి. ఆస్తమా నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అల్లం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో అల్లం వాడితే పొత్తికడుపులో నొప్పి తీవ్రత తగ్గుతుంది. నెలసరి సమస్యలనూ నియంత్రిస్తుంది. అల్లం జీర్ణక్రియలు సాఫీగా జరిగేలా చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అసిడిటీని అరికడుతుంది. బరువు తగ్గించడంలోనూ సాయపడుతుంది. జలుబు చేసినప్పుడు అల్లం టీ తాగితే త్వరగా ఉపశమనం లభిస్తుంది. రోజుకు ఒకసారి అల్లం టీ

## నయీం అక్రమ సొమ్మంతా ఎవరి చేతికి వెళ్లింది.?

# ఆస్తులన్నీ ఏమయ్యాయి.?

- అసలింతకీ నయీం డైరీలో ఏముంది.?
- తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన గ్యాంగ్ స్టార్ నయీమ్ ఎన్కౌంటర్.కేసు మరలా రీ ఓపెన్ అవుతుందా?
- అప్పుడెప్పుడో 2016లో ఎన్‌కౌంటర్ అయిన నయీం పేరు.. ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో రీసౌండ్ ఇస్తోంది.
- నయీం కేసును రీఓపెన్ చేయాలంటూ నేతలు డిమాండ్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.
- అసలు సడెన్‌గా తెలంగాణ పాలిటిక్స్‌లోకి నయీం పేరు ఎందుకొచ్చింది.?
- బీజేపీతో పాటు అధికార కాంగ్రెస్ కూడా నయీం కేసు రీ-ఓపెన్‌కి పట్టుబట్టడానికి కారణాలేంటి.?



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** 40కి పైగా హత్యలు, బెదిరింపు కేసులతో పాటు లెక్కలేనన్ని సెటిల్మెంట్లు, వందల కోట్ల ఆస్తులు. తెలుగు రాష్ట్రాల్లో మోస్ట్ వాటెండ్ క్రిమినల్‌గా మారి, 2016లో ఎన్‌కౌంటర్ అయిన నయీంకు సంబంధించిన కేసు ప్రస్తుతం తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ పెంచుతోంది. నయీం కేసును రీఓపెన్ చేయాలంటూ వివిధ పార్టీల నేతలు పట్టుబట్టటం చర్చనీయాంశంగా మారింది. ఇక ఎన్‌కౌంటర్ తర్వాత నయీం డైరీలో ఏం దొరికిందన్న అంశంపై పట్టుబడుతున్నారు నేతలు. అయితే అప్పట్లో నయీంకి కేవలం ఒక్క హైదరాబాద్‌లోనే 20 ఇళ్ళు ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. నయీం వాటిని డెన్లుగా వాడుకుని భూదందాలు, సెటిల్‌మెంట్లు చేసినట్లు సిట్ తెలిపింది. నయీంకు హైదరాబాద్‌లోనే కాదు, గోవా, బెంగళూరు వంటి ప్రాంతాల్లో కూడా ఇళ్లు ఉన్నాయని అధికారులు గుర్తించారు.

1993 నుంచి 2016 వరకు నయీం నేరాలు చేయడంలో రెచ్చిపోయాడని, వందల కొద్ది సెటిమెంట్లు, భూదందాలు, హత్యలకు పాల్పడినట్లు తేల్చారు. బ్యాంకుల్లో కాకుండా డబ్బును తన దగ్గరే పెట్టుకునేవాడని, కొందరు ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు నయీంతో చేతులు కలిపారన్న వాదనలూ ఉన్నాయి. అయితే ఇప్పుడు ఇవే విషయాలు గుర్తు చేస్తున్నారు వివిధ పార్టీల నేతలు. గత ప్రభుత్వం నయీం కేసును నీరుగార్చిందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. అసలు నయీం అక్రమ సొమ్మంతా ఎవరి చేతికి వెళ్లింది.? భూదందాలతో వెనకేసుకున్న ఆస్తులన్నీ ఏమయ్యాయి..? నయీంతో చేతులు కలిసిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఎవరు..? ఇలాంటి విషయాలన్ని బయటకు తెలియాలి. నిందితులను పట్టుకోవాలంటూ పట్టుబడుతున్నారు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీ నేతలు. ఇటు నయీం కేసుపై సంచలన వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్. నయీం ఆస్తులు చాలా వరకు బీఆర్ఎస్ ముఖ్య నేతల చేతుల్లోనే ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. నయీం ఆస్తులను కొందరు నేతలు నొక్కేశారని గతంలో ఆరోపించిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక కేసును ఎందుకు రీఓపెన్ చెయ్యట్లేదంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న అధికార పార్టీ నేత వీహెచ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. నయీం కేసును బీఆర్ఎస్ ప్రభుత్వం నీరుగార్చిందని ఆరోపించారు. ఇప్పుడు కేసును మళ్లీ రీఓపెన్ చేసి ఎవరి పాత్ర ఏంటనేది తేల్చాలన్నారు వీహెచ్. మొత్తంగా%ొా% పొలిటికల్‌గా హీట్ పెంచుతున్న నయీం కేసును ప్రభుత్వం రీఓపెన్ చేస్తుందా.? గతంలో విచారణలో జరిగిన అవకతవకలు వెలికితీసి.. బాధ్యులను శిక్షిస్తుందా.? గ్యాంగ్ స్టర్ ఆస్తులను రికవరీ చేస్తుందా లేదా.? అన్నది సస్పెన్స్‌గా మారింది.

# యాదగిరిగుట్టలో

# వ్యాపారుల దోపిడి దందా

- కొబ్బరికాయ, తులసి మాలకు వందల్లో దోపిడీ
- వ్యాపారుల అవినీతి అక్రమాలను అరికట్టడంతో టెంపుల్ అధికారులు విఫలం
- వ్యాపారుల అవినీతి దోపిడిపై భక్తుల ఆగ్రహం



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. రాష్ట్ర నలుమూలల నుంచి స్వామివారి దర్శనం కోసం తరలివచ్చే భక్తులను నిలువునా దోచేస్తున్నారు కొబ్బరి కాయల వ్యాపారులు. స్వామివారిని దర్శించుకునే భక్తులు కొబ్బరికాయ కొట్టటం ఒక ఆనవాయితీగా వస్తుంటుంది. అయితే యాదగిరిగుట్ట కొండపైకి చేరుకున్న భక్తులకు కొబ్బరికాయ కొనేందుకు వెళ్తే స్వామివారికి తులసి మాల సమర్పించటం ఎంతో శ్రేష్టమంటూ భక్తులకు సెంటిమెంట్ మాటలు చెప్పి కొబ్బరికాయలతో పాటు తులసి మాలను కూడా కొనిపిస్తూ వ్యాపారులు కొత్త దందాకు తెర తీశారు. అయితే ఒక కొబ్బరికాయ, దానితో పాటు ఓ చిన్న తులసి మాలకు కలిపి ఏకంగా రెండు వందల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి యాదగిరిగుట్టకు చేరుకున్న భక్తులకు ఏవో మాటలు చెప్పి భక్తుల జేబులకు గండి కొడుతున్నారు. అటు దర్శనం తొందరగా కావాలని టికెట్టు తీసుకొని ఇటు స్వామివారికి కొబ్బరికాయ కొట్టపోతే ఎలా అని దానికీ డబ్బులు పెడుతూ భక్తులు నిలువు దోపిడి సమర్పించుకుంటున్నారు.అంతా బాగానే ఉన్నా ఒక కొబ్బరికాయ, చిన్న తులసిమాలకు రెండు వందల రూపాయలకు అమ్మడం పట్ల భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. తీరా గుడిలోపలికి వెళ్తే ఆ మాలను దేవుడి పాదల చెంతకైనా చేరుస్తారా అంటే అదీ లేదు డైరెక్టుగా డస్ట్‌బిన్‌లోకే వెళ్తుంది. మరి ఆ మాత్రం దానికి ఇన్ని వందలు పెట్టటం అవసరమా.? ఇది వర్తకులు చేస్తున్న పెద్ద మోసమని వాళ్ల జేబులు నింపుకునేందుకు భక్తులను దోచుకోవటం, అది కూడా స్వామివారి సన్నిధిలోనే ఇలా జరుగుతుండటం శోచనీయమంటున్నారు. దీనిపై తక్షణమే ఆలయ ఈవో స్పందించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారికి మొక్కుగా సమర్పించే కొబ్బరికాయలను తక్కువ ధరలకే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



గత కొన్ని సంవత్సరాల నుండి యాదగిరిగుట్ట లో కొబ్బరికాయల దోపిడీ యధావిధిగా జరుగుతూనే ఉంది దీనిపై టెంపుల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై సర్వత్రా వమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కళ్ళముందే భక్తులను వ్యాపారులు నిలువ దోపిడి చేస్తున్న పట్టించుకునే నాధుడు లేకపోవడం శోచనీయం ఇప్పటికైనా వైటిడిఏ అధికారులు స్పందించి కొబ్బరికాయల ధరలపై దృష్టి సారించి భక్తులకు అందుబాటులో ఉండే మార్కెట్ రేట్ లపై అమ్మకాలు జరపాలని భక్తుల కోరుతున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి



తిరుమల : ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి ఆదివారం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలను ఈవో ఎవి.ధర్మా రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, తదితరులు పాల్గొన్నారు. రాత్రి తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మడం లేదు : రాజ్‌నాథ్ సింగ్



లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు విశ్వసించడం లేదని వ్యాఖ్యానించారు. ఆచరణసాధ్యం కాని హామీలను కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పొందుపరిచిందని ఆరోపించారు.గతంలో తాము మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇవాళ ఆర్థిక వ్యవస్థ వృద్ధి దిశగా దూసుకెళుతోందని, ఆర్థిక లోటు తగ్గుతున్నదని, ఎగుమతులు పెరుగుతున్నాయని చెప్పారు. దేశంలోకి పెట్టుబడులు పెరుగుతున్నాయని వివరించారు.ప్రధాని నరేంద్ర మోదీ గ్యారంటీల పట్ల ప్రజల్లో విశ్వాసం వ్యక్తమవుతోందన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి ప్రధాని మోదీ మూడోసారి కేంద్రంలో పాలనా పగ్గాలు చేపడతారని కేంద్ర మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీలో జగన్ సర్కారుపై ప్రశాంత్ కిషోర్ ఆస్తకికర వ్యాఖ్యలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో జగన్ తిరిగి అధికారంలోకి రావడం చాలా కష్టమని అభిప్రాయం వ్యక్త పరిచారు. గడిచిన ఐదేళ్లలో జగన్ రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఆయన ప్రొవైడర్ మోడ్ లోనే ఉండిపోయారని, చక్రవర్తుల మాదిరిగా తాయిలాలతోనే సరిపెట్టారని విమర్శించారు. ఆయన పాలనలో అనేక తప్పిదాలు జరిగాయని వాటిలో ప్రజగలకు నగదు బదిలీ చేసి ఉద్యోగాలు కల్పించలేదని వివరించారు. ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ మాదిరిగానే పనిచేశారని పేర్కొన్నారు.

## పని ఒత్తిడి చేస్తున్న సీనియర్.. గూండాలతో హత్యకు ఉద్యోగుల యత్నం



బెంగళూరు: కంపెనీలో పని ఒత్తిడి చేయడంతోపాటు అందరి ముందు దూషిస్తున్న సీనియర్ పట్ల ఇద్దరు ఉద్యోగులు పగ పెంచుకున్నారు. గూండాలతో అతడ్ని హత్య చేసేందుకు ప్రయత్నించారు. ఈ వీడియో క్లిప్ వైరల్ కావడంతో పోలీసులకు దొరికిపోయారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. ఉమాశంకర్, వినేష్ అనే ఇద్దరు ఒక మిల్క్ ప్రొడక్ట్ కంపెనీలో పని చేస్తున్నారు. ఆడిటర్‌గా పని చేస్తున్న సురేష్ తమపై పని ఒత్తిడి పెంచడంతో వారు ఆగ్రహంతో రగిలిపోయారు. అలాగే సీనియర్ అధికారుల ముందు తమను దూషిస్తున్న సురేష్‌పై వారు పగ పెంచుకున్నారు. అతడ్ని చంపేందుకు కొందరు గూండాలను నియమించారు.

కాగా, మార్చి 31న కళ్యాణ్ నగర్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై బైక్‌పై వెళ్తున్న సురేష్‌తో కొందరు వ్యక్తులు ఘర్షణకు దిగారు. అంతా చూస్తుండగా రాడ్లతో అతడ్ని కొట్టారు. చనిపోయాడని భావించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. స్థానికులు చొరవ చూపి సురేష్‌ను ఆసుపత్రికి తరలించారు.మరోవైపు ఒక వాహనంపై అమర్చిన కెమెరాలో ఇది రికార్డైంది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చాలా మంది ఈ వీడియో క్లిప్‌ను పోలీసులకు షేర్ చేశారు. దీంతో స్పందించిన పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు జరిపారు. చివరకు అసలు విషయం తెలుసుకున్నారు. ఈ నెల 5న నిందితులైన ఉమాశంకర్, వినేష్‌తోపాటు సందీప్, మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు.

ప్రజాప్రశ్న



# ప్రపంచ క్యాన్సర్ రాజధానిగా భారత్

విడుదల పేర్కొంది.అలాగే భారతీయుల్లో స్థూలకాయం, మధుమేహం(ప్రీ-డయాబెటీస్), రక్తపోటు(ప్రీ-హైపర్‌టెన్షన్), మానసిక కుంగుబాటు(మెంటల్ హెల్త్ డిజార్డర్స్) వంటి పరిస్థితుల కారణంగా అనారోగ్య సమస్యలు మరింత పెరుగుతున్నాయని అపోలో హాస్పిటల్స్ ఫ్లాగ్‌షిప్ హెల్త్ ఆఫ్ నేషన్ రిపోర్ట్-2024 వార్షిక నివేదిక అంచనా వేసింది. రోజుకు సగటున కనీసం ముగ్గురిలో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తులు, ముగ్గురిలో ఇద్దరు ప్రీ-హైపర్‌టెన్సివ్, 10 మందిలో ఒకరు డిప్రెషన్‌తో బాధపడుతున్నారని వెల్లడించింది. క్యాన్సర్, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, హృదయ సంబంధ వ్యాధులు, మానసిక సమస్యల వంటి అసాంక్రమిక వ్యాధులు దేశంలో ఆందోళనకరం స్థాయిలో పెరిగిపోతున్నాయని నివేదిక వెలుగునిస్తుంది. ఇవన్నీ దేశం మొత్తం ఆరోగ్యంపై గణనీయంగా ప్రభావం చూపుతాయని తెలిపింది. స్థూలకాయం సమస్య 2016లో 9 శాతం ఉండగా 2023లో 20 శాతానికి పెరిగిందనీ, రక్తపోటు 2016లో 9 శాతం ఉండగా 2023లో 13 శాతానికి పెరిగిందని నివేదిక పేర్కొంది. అధిక సంఖ్యలో భారతీయులు ప్రమాదంలో ఉన్నారని పేర్కొంది. అదే సమయంలో రెగ్యులర్ హెల్త్ స్క్రీనింగ్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ రక్తపోటు (బీపీ),బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ)స్థాయిలను నియంత్రించుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధుల నుంచి కాస్త బయటపడవచ్చని వెల్లడించింది.ఈ నివేదికపై అపోలో హాస్పిటల్స్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతారెడ్డి మాట్లాడుతూ మన దేశ అభివృద్ధిలో ఆరోగ్య ప్రాముఖ్యతను వివరించారు. పెరుగుతున్న అసాంక్రమిక వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచటంతోపాటు వ్యక్తిగత స్థాయిలో చికిత్సలను అందుబాటులోకి తీసుకురావాల్సి ఉందన్నారు. మొత్తం ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థ, దేశం ఏకతాటిపైకి రావాలని, ఏకీకృత దృక్పథాన్ని కలిగి ఉండాలని విశ్వసిస్తున్నామని అన్నారు. అపోలో హాస్పిటల్స్ ప్రెసిడెంట్ %డ% సీఈఓ డాక్టర్ మధు శశిధర్ మాట్లాడుతూ అసాంక్రమిక వ్యాధులు గణనీయమైన పెరుగుదల ప్రపంచ ఆరోగ్య దృశ్యంలో తీవ్ర మార్పును సూచిస్తుందని, దేశాలకు బలీయమైన సవాళ్లను విసురుతుందని అన్నారు. వైద్య చికిత్సలకు సంబంధించి మరిన్ని ఆవిష్కరణలు జరగాల్సిన అవసరం ఉందని, వాటిని ప్రజల వద్దకు విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

# జగన్‌కు ఓటేస్తే పథకాలు కొనసాగింపు, చంద్రబాబుకు వేస్తే ముగింపు

కొనసాగుతోంది. కొనకొనమిట్లలో ఏర్పాటు చేసిన వైసీపీ బహిరంగ సభలో ఏపీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ 'ఈ ఎన్నికలు రాబోయే మీ ఐదేళ్ల భవిష్యత్ నిర్ణయిస్తాయి. ఇవి ఎంపీ, ఎమ్మెల్యేలను ఎన్నికలు కావు. పేదలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి. అవ్వాతాతలకు పింఛన్లు రాకుండా తన మనిషి నిమ్మగడ్డ రమేష్‌తో చంద్రబాబు ఫిర్యాదు చేయించారు. వాలంటీర్ వ్యవస్థను అడ్డుకోవాలని కుట్రలు పన్నిన వ్యక్తి చంద్రబాబు' అంటూ మండిపడ్డారు.

### సంక్షేమం కొనసాగాలంటే వైసీపీనే రావాలి

చంద్రబాబు దారి ఎప్పుడూ అడ్డదారే. పిల్లలు బడికి వెళితే అమ్మ ఒడి రావాలన్నా, అక్కాచెల్లెమ్మల సాధికారత కొనసాగాలన్నా వైసీపీ అధికారంలో ఉండాలి. వైఎస్సార్ రైతు భరోసా కొనసాగాలన్నా, అవ్వాతాతల సంక్షేమం కొనసాగాలా, వెనక్కి వెళ్లాలా అని నిర్ణయిస్తాయి ఈ ఎన్నికలు. రాష్ట్రంలో అవ్వాతాతలకు, వితంతువులకు వారి ఇంటి వద్దకు ఫించన్లు రాకుండా చంద్రబాబు అడ్డుకున్నాడు. మనం ఇంటింటికి పింఛన్లు ఇవ్వడం నేరమని ఫిర్యాదు చేయించారు. ఆదివారం అయినా వాలంటీర్లు నెల ఒకటో తేదీన ఫించన్లు ఇచ్చేవాళ్లు. కానీ చంద్రబాబు నియమించిన జన్మభూమి కమిటీలు పింఛన్లకు కూడా లంచాలు తీసుకున్నాయి. రోజుల తరబడి క్యూ లైన్లలో నిలుచున్నా పింఛన్ డబ్బులు చేతికి వచ్చేవి కాదు. అవ్వాతాతలకు ఇబ్బంది లేకుండా ఇంటి వద్ద పింఛన్ ఇవ్వడాన్ని చంద్రబాబు వ్యతిరేకించి ఈసీకి ఫిర్యాదు చేయించారు. పింఛన్ల కోసం మండుటెండలో ఆఫీసుల చుట్టూ తిరుగుతూ చనిపోతున్నారు. వీటన్నింటికి కారకుడు చంద్రబాబు' అని సీఎం జగన్ ఆరోపించారు.

### మంచి చూడలేని శాడిస్ట్ చంద్రబాబు

పేదలకు మంచి జరుగుతుంటే చూడలేని శాడిస్ట్ చంద్రబాబు. వ్యవసాయం దండగ అన్న వ్యక్తిని ఏమనాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలను కించపరుస్తూ మాట్లాడిన వ్యక్తి చంద్రబాబు. ప్రభుత్వ బడులలో ఇంగ్లీష్ మీడియం పెడుతుంటే అడ్డుపడుతున్నాడు. పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తే ఏపీ శ్రీలంక అవుతుందన్నాడు. చంద్రబాబు సహా టీడీపీ నేతలు వాలంటీర్లను కించపరిచి మాట్లాడారు. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు పేరు చెబితే ఒక్క స్కీమ్ గుర్తుకురావు. 58 నెలల జగన్ పాలనపై ఎవరిని అడిగినా తమకు జరిగిన మేలు గురించి చెబుతారు. దేశంలో రూ.3 వేల పెన్షన్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం ఏపీ. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాం. పగటి పూటే రైతులకు ఉచిత కరెంటు, ఉచిత పంటబీమా సైతం అందిచ్చాం. ఆక్వా రైతులకు రూపాయిన్నరకే కరెంటు. వంద సంవత్సరాల తర్వాత భూముల రీ సర్వే చేయిస్తున్నాం. ఏకంగా 30 లక్షల ఎకరాల మీద సంపూర్ణ హక్కులు కల్పించాం. అమ్మఒడి ఇచ్చాం. ప్రభుత్వ బడులు రూపు రేఖలు మార్చేశాం. అక్కచెల్లెమ్మలకు ఈబీసీ నేస్తం, కాపు నేస్తం, సున్నా వడ్డీ రుణాలు అందిచ్చాం.

### వైసీపీ హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం

వాహన మిత్ర, లా నేస్తంతో పాటు అక్కాచెల్లెమ్మలకు రాజకీయ సాధికారత వైసీపీ హయాంలోనే వచ్చింది. నామినేటెడ్ పోస్టుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎక్కువ అవకాశం ఇచ్చాం. కొత్త మెడికల్ కాలేజీలు. మేనిఫెస్టోలో నూటికి 90 శాతం పైగా హామీలు నెరవేర్చాం. ఎయిర్‌పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోంది. 5 ఏళ్లకు మనం ఇన్ని చేస్తే, 14 ఏళ్లు అధికారంలో ఉండి చంద్రబాబు ఎందుకు చేయలేకపోయారు. ట్యాబ్లెట్లు వేసుకున్నా చంద్రబాబు కడుపుమంట తగ్గదు. 2014లో చంద్రబాబు ఇదే కూటమితో ముందుకువచ్చారు. రుణమాఫీ చేయలేదు. పొదుపు సంఘాల రుణాలు రద్దు చేయలేదు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. అర్హులైన పేదవారికి మూడు సెంట్ల స్థలం కూడా ఇవ్వలేదు. చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలకాయ పెట్టడమే. వైసీపీ గుర్తు ఫ్యాన్.. మన గుర్తుకు ఓటేసి మీ బిడ్డ జగన్‌ను గెలిపించి' సంక్షేమ పథకాలకు జై కొట్టాలని జగన్ పిలుపునిచ్చారు.

# జగన్ కుంభకర్ణుడు, ఇప్పుడే నిద్రలేచాడు

కడప (ప్రశ్న న్యూస్) వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుంభకర్ణుడు అని ఇన్నాళ్లు నిద్ర పోయి ఎన్నికలకు ఆరు నెలల ముందు నిద్ర లేచాడని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. వివేకా హత్య జరిగి 5 ఏళ్లు అయ్యిందని హత్య చేసిన వాళ్ళు యథేచ్ఛగా బయట తిరుగుతున్నారని విమర్శించారు. అధికారం అడ్డుపెట్టుకొని దర్జాగా తిరుగుతున్నారని అన్ని ఆధారాలు ఉన్నా చర్యలు లేవని అన్నారు. కడప జిల్లా కమలాపురం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ఏపీ న్యాయ యాత్ర కొనసాగుతోంది. ఇందులో పాల్గొనేందుకు వచ్చిన వైఎస్ షర్మిల పెండ్లిమర్రి మండలం, నందిమండలం గ్రామంలో పర్యటించగా.. ఆమెకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. 'డ్లిమర్రి మండలం యాదవపురం గ్రామంలో శ్రీనివాస్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించా. భూమి కోసం అవినాష్ రెడ్డి అనుచరులు అతణ్ని హత్య చేశారు. రాళ్లతో కొట్టి దారుణంగా చంపారు. వాళ్ళ తమ్ముడిని ట్రాక్టర్ తో తొక్కించాలని చూశారు. నిందితులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. తమ్ముడిని చంపాలని చూసిన వాళ్ళ పై ప్రభుత్వం నుంచి ఎటువంటి చర్యలు లేవు. నిందితులు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అనుచరులు. ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీలకు ప్రజలు ఒట్లేస్తే గెలవలేదా? ఓట్లు వేస్తే కనీసం కృతజ్ఞత లేదు. ఓట్లు వేసి గెలిపించింది హత్యలు చేయించడానికా? ఇక్కడే ఇంత అన్యాయం జరుగుతుంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటి? రాష్ట్రంలో మొత్తం అక్రమాలు, దౌర్జన్యాలు కనిపిస్తున్నాయి. ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియానే ఉంది.

రాష్ట్రమంతా ఎక్కడా అభివృద్ధి లేదు. వైఎస్సార్ హయాంలో పెండింగ్ ప్రాజెక్ట్ లకు దిక్కులేదు.కడప స్టీల్ వైఎస్సార్ కల. కడప స్టీల్ పూర్తి అయ్యి ఉంటే 25 వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. శంకుస్థాపనలు చేశారు తప్పిస్తే ప్రాజెక్ట్ ముందుకు కదల్లేదు. జగన్ మోహన్ రెడ్డి కుంభకర్ణుడు. ఆయన అధికారంలోకి వచ్చి ఐదేళ్లు గడుస్తోంది. ఇప్పటిదాకా నిద్ర పోయి ఎన్నికలకు ఆరు నెలల ముందు నిద్ర లేచాడు. వివేకా హత్య జరిగి 5 ఏళ్లు అయ్యింది. హత్య చేసిన వాళ్ళు యథేచ్ఛగా బయట తిరుగుతున్నారు. అధికారం అడ్డుపెట్టుకొని దర్జాగా తిరుగుతున్నారు. అన్ని ఆధారాలు ఉన్నా చర్యలు లేవు. సీబీఐ అవినాష్ రెడ్డిని నిందితుడు అని చెప్పింది. అటువంటి వ్యక్తికే మళ్ళీ జగన్ టిక్కెట్ ఇచ్చారు. ఇది హత్యా రాజకీయాలను ప్రోత్సహించినట్లే. హత్య చేసిన వాళ్ళను గెలిపించాలని చూస్తున్నాడు. వివేకా స్వయానా జగన్ కి బాబాయి. బాబాయి హత్య జరిగితే కనీసం న్యాయం చేసే పరిస్థితి లేదు. నిందితులను దగ్గరుండి మరీ కాపాడుతున్నారు. నిందితులు చట్ట సభల్లోకి వెళ్ళొద్దని నేను నిలబడ్డా. న్యాయం ఒకవైపు, అధర్మం ఒక వైపు ఉన్నాయి. వైఎస్ బిడ్డ ఒక వైపు.. వివేకాను హత్య చేసిన నిందితుడు ఒక వైపు ఉన్నారు. ఒకవైపు ధర్మం, మరో వైపు డబ్బు. ప్రజలు ఎవరిని గెలిపించాలో ఆలోచన చేయండి. వైఎస్సార్ లెక్క ప్రజలకు అందుబాటులో ఉంటా. నమ్మకంగా సేవ చేస్తా" అని వైఎస్ షర్మిల ప్రసంగించారు.

# కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో ఉప ఎన్నిక అనివార్యం అయింది. త్వరలో ఉపఎన్నిక జరగనుంది. ఈసారి బీఆర్ఎస్ నుంచి టికెట్ ఎవరికి ఇస్తారోనని స్థానికంగా చర్చ కొనసాగుతోంది. ఇప్పుడు కూడా మాజీ ఎమ్మెల్యే సాయన్న కుటుంబానికే టికెట్ కేటాయించే అవకాశం ఉంది. లాస్యనందిత సోదరి నివేదితకు దాదాపు టికెట్ ఖరారైనట్లు తెలుస్తోంది. కంటోన్మెంట్ కు సంబంధించి అభ్యర్థి ఎంపికపై కేసీఆర్ ఆదివారం చర్చించారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో హరీశ్ రావు, కేటీఆర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, లాస్యనందిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నివేదితకు టికెట్ కేటాయించాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో అభ్యర్థిపై కేసీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు.లాస్యనందిత కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మే 13న కంటోన్మెంట్ పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. శ్రీ గణేష్ కొద్ది రోజుల క్రితమే బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ చేరారు. ఆయన గతంలో పోటీ చేసి ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో శ్రీ గణేష్ కు 41 వేల ఓట్లు వచ్చాయి. ఇక్కడ లాస్య నందిత, గద్దర్ కూతురు వెన్నెల, శ్రీ గణేష్ పోటీ చేశారు. లాస్య నందిత శ్రీ గణేష్ పై 17,169 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈసారి కాంగ్రెస్ గద్దర్ కూతురు వెన్నెల టికెట్ ఇవ్వక శ్రీ గణేష్ కు ఇచ్చారు. బీజేపీ కూడా త్వరలో అభ్యర్థిని ప్రకటించనుంది.

# టార్గెట్ 14

ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మరింత దూకుడుగా వ్యవహరిస్తోన్నారు. ఓటమన్నదే ఎరుగని కేసీఆర్‌నే గద్దె దించిన ఉత్సాహంలో ఉన్న రేవంత్ రెడ్డి అదే ఉత్సాహంతో ముందుకు సాగుతోన్నారు. తన ప్రభుత్వం (తెలంగాణ ప్రభుత్వం)లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అమలు చేస్తున్న గ్యారెంటీలు చూపిస్తు ముందు సాగాలని భావిస్తోన్నారు. అదే సమయంలో పార్టీ బలోపేతానికి జారీ ఎత్తున చర్యలు చేస్తోన్నారు. అదే విధంగా జోరుగా చేరికలు కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి ఈ పార్లమెంట్ పోరులో భారీ సీట్లలో విజయ సాధించాలని భావిస్తోన్నారు. మామూలుగానే సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్ తో వెళ్తుంటారు. ఇక పార్లమెంట్ ఎన్నికలంటే మామూలుగా ఉండదు. అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేసిన వ్యూహాలను ఆధారంగా ఈ ఎన్నికల్లో ముందుకు సాగాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఈమేరకు పక్కా ప్లాన్ ప్రకారం వ్యూహాలను అమలు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎక్కడ సభలు నిర్వహించి సక్సెస్ అయ్యారో అదే ప్రాంతంలో సభను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తోంది అధిష్టానం. ఈ మేరకు తొలి భారీ సమావేశం తుక్కుగూడలో జనజాతర పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో సీఎం రేవంత్ తరుచు ముఖ్య నేతలతో భేటీ అవుతున్నారు. పార్టీ గెలుపు కోసం నేతలందరూ కలిసికట్టుగా ఉండాలనీ, బాధ్యతలను పంచుకోవాలనీ, కార్యకర్తలకు అండగా ఉండాలని సీఎం రేవంత్ ఆదేశాలిచ్చారంట. అంతేకాదు.. అన్ని నియోజకవర్గాల్లో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలనీ, పార్లమెంట్, అసెంబ్లీ, బూత్ స్థాయిలో కమిటీలు వేయాలని సూచించారు. ఇలా రాష్ట్రవ్యాప్తం ప్రణాళిక బద్దంగా ఎన్నికల నిర్వహణ కొనసాగాలని మార్గనిర్ధేశం చేశారు.

### అసలు సమస్య ఇదే..

కాంగ్రెస్ పార్టీ అనుకున్న విధంగా భారీ ఎత్తున చేరికలు జరుగుతున్నాయి. ఇతర పార్టీల బడా లీడర్లు తమపార్టీలను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇది పార్టీ బలోపేతానికి కీలకమే అయినా అసలు సమస్య ఇక్కడే ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కాకుండా తీరా అధికారం లోకి వచ్చినా తరువాత పార్టీలో చేరిన అవకాశం కల్పిస్తున్నారని, పార్టీ విజయం సాధించిన క్రుషి చేసిన పాతవారికి కాకుండా కొత్తవారు అవకాశం కల్పిస్తున్నారనే అసంత్రుప్తి కనిపిస్తోంది. ఈ విషయంపై సీఎం రేవంత్ పెట్టి ముందుకు సాగాలని, పార్టీ బలోపేతం, పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడం కోసం ఈగోలను పక్కన పెట్టి, పార్టీ గెలుపులో అందరూ భాగస్వామ్యం అయ్యేలా చూసుకోవాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ చాలా వరకు విజయ సాధించారనే చెప్పాలి. గతంలో ఇలాంటి సమస్యలను అధిగమించినా అనుభవం ఉందనే చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలో అంతర్గత విభేధాలు, కుమ్ములాటలు ఉండటంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పనైపోయిందని చాలా మంది భావించారు. ఈ అవరోధాలను అధిగమించి, పార్టీని గెలుపు బాటలో ప్రయాణించేలా చేయడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారు. అందుకే ఈసారి ముందే మేలుకున్నారు. పార్టీలో అంతర్గ కుమ్ములాటలకు దారి ఇవ్వకుండా కీలక నేతలతో భేటీ అయ్యారు. కీలక నేతలందరిని పిలిచి పనిచేయాలని మార్గదర్శనం చేస్తున్నారు. మరోవైపు ప్రచారంలో కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించబోతున్నారు రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే వెలుగులోకి వచ్చిన ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అక్రమాలు, కల్వకుంట్ల భూ కబ్జాలు, ఇలా గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగాన్ని ప్రజల్లోకి విస్త్రుతంగా తీసుకెళ్లాలని భావిస్తోన్నారు. అదే సమయంలో వంద రోజుల్లో కాంగ్రెస్ సర్కార్ చేసిన పనులను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. దీనికి తోడు ప్రచారంలో ఢిల్లీ పెద్దలు కూడా పాల్గొన్నారు. ఇలా ప్రతి విషయాన్ని అనుగుణంగా తమకు మార్చుకోవాలని కాంగ్రెస్ నేతలు భావిస్తోన్నారు. ఏదేమైనా తెలంగాణలో మరోసారి కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ పెద్దలు.

# కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ నీతి

అని కేటీఆర్ విమర్శించారు. తాజాగా విడుదల చేసిన జాతీయ మేనిఫెస్టోలో రాజ్యాంగ పరిరక్షణ అనే చాప్టర్‌లోని 13వ పాయింట్ గురించి కేటీఆర్ ప్రస్తావించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీకి వెళితే వెంటనే అనర్హతకు గురయ్యేలా చట్ట సవరణ చేస్తామని చెబుతున్న కాంగ్రెస్ తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేకి ఏకంగా ఎంపీ టికెట్ కేటాయించిందంటూ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మరీ కాంగ్రెస్‌లో చేర్పించుకుంటోందని కేసీఆర్ విమర్శించారు. గెలిచే అంత వరకు ఒక మాట గెలిచాక ఇంకో మాట ఇదే కాంగ్రెస్ రీతి నీతి అంటూ దుమ్మెత్తిపోశారు. బీజేపకి కాంగ్రెస్‌కి తేడా ఏంటో అని ప్రశ్నించారు. మేనిఫెస్టోల్లో చెప్పిన అంశాలు అమలు చేసే ఉద్దేశం లేనపుడు ఎందుకీ నాటకాలు రాహుల్ గాంధీ అంటూ సూటి ప్రశ్నలు సంధించారు కేటీఆర్. ఈ ట్వీట్‌కు తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరిన ఫొటోను కూడా కేటీఆర్ జత చేశారు. అయితే తెల్లం వెంకట్రావు ఇప్పటికే పలు కాంగ్రెస్ సభల్లో పాల్గొనగా ఆయన పార్టీలో చేరటం ఖాయమేనని వార్తలు ప్రచారమయ్యాయి. కాగా దానిపై ఏమాత్రం స్పందించిన తెల్లం, డైరెక్టుగా కండువా కప్పుకుని బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు.

# కాంగ్రెస్‌లో చేరిన తెల్లం వెంకట్రావు

గత కొద్ది రోజులుగా ఆయన కాంగ్రెస్ నేతలతో టచ్ లో ఉన్నారని పార్టీ మారుతారనే ప్రచారం జోరుగా సాగింది. తాజాగా, ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కలవడం, కాంగ్రెస్ నేతలతో భేటీ కావడంతో ఈ ప్రచారానికి మరింత బలం చేకూరినట్లయింది.

వాటన్నింటినీ నిజం చేస్తూనే తెల్లం వెంకట్రావు కారు దిగ హస్తం గూటికి చేరారు. శనివారం తుక్కగూడలో కాంగ్రెస్ నిర్వహించిన జన జాతర సభకు సైతం తెల్లం హాజరయ్యారు.అయితే, ఇప్పటికే పార్టీ సీనియర్ నేతలు దానం నాగేందర్, కడియం శ్రీహరి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. పలువురు కీలక నేతలు సైతం బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. కాగా, దానం, కడియంలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యపై గెలిచారు.

కాగా, ఖమ్మం నుంచి ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీలో అడుగుపెట్టనివ్వమని ఎన్నికలకు ముందు పొంగులేటి అన్నారు. ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో భద్రాచలం నియోజకవర్గం మినహా 9 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్ఎస్ కు ఉన్న ఆ ఒక్క ఎమ్మెల్యే కూడా ఇప్పుడు కాంగ్రెస్ లో చేరారు. దీంతో ఖమ్మం జిల్లా మొత్తం 'హస్త'గతం అయ్యింది. మరి తెల్లం వెంకట్రావు చేరికపై బీఆర్ఎస్ నేతలు ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది. అటు, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు తెల్లం వెంకట్రావు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు ఫిర్యాదు చేస్తున్నామని, ఒకవేళ ఆయన చర్యలు తీసుకోకుంటే న్యాయపరంగా ముందుకెళ్తామని అన్నారు.

# ముందు గొడ్డలి వస్తుంది, ఆ తర్వాత జగన్ వస్తాడు

దాన్ని ప్రజలు తుక్కు తుక్కు చేసి చెత్తకుండీలో వేసేస్తారు కావాలంటే గొడ్డలిని నీ సింబల్ గా పెట్టుకో ప్రజలు నీ పార్టీని ఓడించి బంగాళాఖాతంలో కలిపేస్తారు శని వదిలిపోతుంది అని వ్యాఖ్యానించారు. "ఇంకా కొందరు అధికారుల్లో మార్పు రావడంలేదు. జగన్ ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నా, ఏ పని చేయాలన్నా ఎన్నికల సంఘం ఉంది. ప్రజాస్వామ్యం కాబట్టి జగన్ పదవిలో ఉంటాడంతే. ఏ పని చేయాలన్నా ఎన్నికల సంఘం చేయాల్సిందే. ఇప్పుడు రాజకీయ పార్టీలన్నీ సమానం. ఆ విషయాన్ని మర్చిపోయి మా మీటింగులకు భద్రత కల్పించకుండా, ముఖ్యమంత్రి మీటింగులకు మాత్రం ప్రొటెక్షన్ ఇస్తున్నారు. నేను కూడా 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశాను. అతడు (జగన్) రేపో, ఎల్లుండో మాజీ సీఎం అవుతున్నాడు. అది ఎక్స్ పైర్ అయిన మందు వాడినా పవర్ ఉండదు. ముఖ్యమంత్రి అంటున్నాడు ఆయన ఒంటరిగా వస్తున్నాడంట. కాదు నువ్వు శవాలతో వస్తున్నావు. 2014 ఎన్నికల్లో తండ్రి లేని బిడ్డ అంటూ వచ్చాడు 2019లో తండ్రి లేడు, బాబాయ్ కూడా పోయాడు అని చెప్పాడు ఇప్పుడు పెన్షన్ దారులైన వృద్ధుల మృతదేహాలతో వచ్చాడు.ఇక్కడే ఒక మహా నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చాడు శవరాజకీయాలు ప్రారంభించాడు. నీ సంగతేంటో, నీ శవరాజకీయాలు ఏంటో చూస్తా. పరిగెత్తించే రోజు దగ్గర్లోనే ఉంది. పెనమలూరు నియోజకవర్గం ప్రజలు అతడ్ని తిరుగుటపాలో పంపించాలి. ఆ పార్టీలో మంచివాళ్లకు చోటు లేదు. బాలశౌరి, పార్థసారథి వంటి నేతలు ఆ పార్టీలో ఉండలేక బయటికి వచ్చేశారు. నన్ను, పవన్ కల్యాణ్ ను తిడితే టికెట్ ఇస్తారంట. ఆ పార్టీలో ఉండేది గుడివాడ బూతుల నాని, ఇంకొకడు గన్నవరంలో ఉంటాడు, ఇంకొకాయన ఇక్కడికి వచ్చాడు మహా మేధావి. ఇంకొక నాని మచిలీపట్నంలో ఉన్నాడు, వీళ్లు నాయకులు, మీరు వాళ్లకు ఓట్లేయాలంట! ఇంకా ప్రజల్లో ఐకమత్యం రాలేదు ఇప్పటికే ఊళ్లకు ఊళ్లు కదిలి ఉండాలి వాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలి. జగన్ వస్తే బాయ్ కాట్ చేయాలి నువ్వు వద్దు, నీ పాలన వద్దు మా బతుకు మేం బతుకుతాం అని ఇంటికి పంపితే అతడు భయపడతాడు. ఆ పార్టీలో పది మంది ఎమ్మెల్యేలు చెల్లాచెదురయ్యారు ఎంపీలు పారిపోయారు, ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉన్న ఎమ్మెల్సీలు కూడా బయటికి వచ్చేస్తున్నారు. ఇవాళ పొత్తు కుదుర్చుకుంది నా కోసమో, పవన్ కల్యాణ్ కోసమో కాదు. ప్రజల కోసం పొత్తు పెట్టుకున్నాం. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. రాష్ట్రంలో రూ.13 లక్షల కోట్ల అప్పులున్నాయి. రేపు మా ప్రభుత్వం వచ్చినా ఒక్క పైసా లేకపోతే ఏమీ చేయలేం అందుకే అవన్నీ ఆలోచించి దూరదృష్టితో ఎన్డీయే కూటమిలో చేరాం" అని వివరించారు.

### బాలిక అందించిన ఫ్యాన్సీ కళ్లజోడుతో సరికొత్తగా కనిపించిన చంద్రబాబు

పెనమలూరు సభ ముగిసిన తర్వాత డీజేలో సైకో పోవాలి, సైకిల్ రావాలి పాట వస్తుండగా చంద్రబాబు ఉత్సాహంగా కనిపించారు. ఈ సందర్భంగా ఓ బాలిక అందించిన ఫ్యాన్సీ కళ్లజోడు పెట్టుకుని సరికొత్తగా కనిపించారు. అనంతరం ఆ కళ్లజోడును బాలికకు తిరిగిచ్చేసి ఆశీర్వదించారు.

# నియంతలకు వ్యతిరేకంగా గట్టి సందేశం పంపాలి : పంజాబ్ సీఎం




ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌కు నిరసనగా ఆప్ శ్రేణులు జంతర్ మంతర్ వద్ద నిరాహారదీక్ష చేపట్టగా పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది రాజకీయ బలాలను ప్రదర్శించాల్సిన సమయం కాదని, నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా గట్టి సందేశం పంపాల్సిన సందర్భమని స్పష్టం చేశారు. ఈరోజు మనం మనకు స్వేచ్ఛను ప్రసాదించిన భగత్ సింగ్ గ్రామంలో ఉన్నామని, కానీ ఇప్పుడు ఆ స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని భగవంత్ మాన్ అన్నారు. మనకు బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అందించగా రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలక కాషాయ సర్కార్ ప్రతిపక్షాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మనం నిజాయితీతో పారదర్శకంగా రాజకీయాలు చేస్తామని తెలిసిన బీజేపీ ఎన్నికలకు ముందు అరవింద్ కేజ్రీవాల్‌ను బీజేపీ అరెస్ట్ చేయించిందని దుయ్యబట్టారు. బీజేపీ పాలకులు మనల్ని చూసి భయపడ్డారని వ్యాఖ్యానించారు. భగత్ సింగ్ స్వగ్రామం ఖట్కర్ కలాన్‌లో భగత్ సింగ్‌కు భగవంత్ మాన్ నివాళులు అర్పించారు.

# ఎన్ఐఏ అధికారులపై బెంగాల్‌లో కేసు నమోదు

తూర్పు మిద్నాపూర్‌లో ఎన్ఐఏ బృందంపై దాడి ఘటనతో పశ్చిమ బెంగాల్‌లో అధికార ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు ప్రత్యారోపనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో టీఎంసీ నేత మోనోబత్రా జానా భార్య ఫిర్యాదు మేరకు ఎన్ఐఏ బృందం, సీఆర్పీఎఫ్ అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎన్ఐఏ అధికారులు తమ ఇంట్లోకి ప్రవేశించి కొట్టారని టీఎంసీ నేత భార్య ఆరోపించారు. అధికారులు తన గౌరవానికి భంగం కలిగించారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా.. భూపతినగర్ పోలీస్‌స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది.2022లో జరిగిన బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు చేసేందుకు ఎన్ఐఏ బృందం వెళ్లింది. ఈ సమయంలోనే ఎన్ఐఏ బృందం ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోల్‌కతాకు తీసుకువస్తున్న సమయంలో ఎన్ఐఏ బృందంపై దాడి జరిగింది. గ్రామస్తులు ఎన్ఐఏ బృందం కాన్వాయ్‌ను చుట్టుముట్టి రాళ్లు రువ్వారు. ఈ దాడిలో పలువురు అధికారులు గాయపడ్డారు. ఎన్ఐఏ బృందంపై దాడి ఘటనలో కేసు నమోదైంది. ఈ విషయంలో టీఎంసీ ప్రభుత్వంపై బీజేపీ విరుచుకుపడుతోంది. మమతా బెనర్జీ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా ఉన్నాయని, పోలీసుల అండదండలతోనే ఇదంతా జరుగుతోందని బీజేపీ ఆరోపించింది. ఈ ఘటనపై మమతా బెనర్జీ స్పందిస్తూ.. 'అర్ధరాత్రి ఎన్ఐఏ ఎందుకు దాడులు చేసింది ? పోలీసుల అనుమతి ఉందా.. ? అని ప్రశ్నించారు. బీజేపీ నేత రాహుల్ సిన్హా మాట్లాడుతూ.. సీఎం ఆరోపణలు చేస్తూ.. దాడి చేసిన వారికి మద్దతుగా నిలుస్తోందని ఆరోపించారు.

# నేను ఆయనలా పొలిటికల్ డాన్సర్‌ను కాదు : ఏపీ మంత్రి అంబటి



అమరావతి : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు ఏపీ మంత్రి అంబటి రాంబాబు ఘాటుగా సమాధానమిచ్చారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఆదివారం మీడియాతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ రోజున నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులతో డాన్స్ చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. చంద్రబాబు రోజుకో పార్టీతో డాన్స్ చేసే వ్యక్తని , ఆయనలా నేను పొలిటికల్ డాన్సర్ ను కాదని ఘాటుగా సమాధానమిచ్చారు. రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులపై బాబు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పోలవరాన్ని ఏటీఎంలా వాడుకున్న చంద్రబాబు తప్పిదం వల్లే ప్రాజెక్టు పూర్తికావడానికి ఆలస్యం అవుతుందని ఆరోపించారు.కుప్పంలో చంద్రబాబు, పిఠాపురంలో పవన్‌కల్యాణ్ ఓడిపోవడం ఖాయమని అన్నారు. ఏపీ సీఎం జగన్ను విమర్శించే నైతిక అర్హత చంద్రబాబుకు లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయని, అదే ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు ఉన్నారని ఎద్దేవా చేశారు.

## మళ్లీ థియేటర్లలోకి రాబోతున్న కల్ట్ క్లాసిక్ 'హ్యాపీడేస్'.. ఎప్పుడంటే?




టాలీవుడ్ స్టార్ దర్శకుడు శేఖర్ కమ్ముల సినిమాలలో యూత్ మార్చిపోలేని చిత్రం అంటే వెంటనే గుర్తొచ్చేది 'హ్యాపిడేస్' కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి అప్పట్లో ఒక ట్రెండ్ సెట్ చేసింది ఈ సినిమా. బీటెక్ స్టూడెంట్స్ కి అయితే ఈ సినిమా పీడకల అని చెప్పుకోవాలి. ఈ మూవీ చూసే అప్పట్లో సగానికి పైగా యూత్ బీటెక్ లో జాయిన్ అయ్యారు. 2007లో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల ప్రశంసలతో పాటు అద్భుతమైన కలెక్షన్స్‌తో బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది.అయితే తాజాగా ఈ సినిమా రీ-రిలీజ్ కాబోతు2న్న విషయం తెలిసిందే. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 12న రీ-రిలీజ్ చేయాలి అనుకున్నారు. కానీ అనుకోని కారణాల వల్ల వాయిదా పడింది.

ఇప్పుడు తాజాగా మరో విడుదల తేదీని చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ సినిమాను శ్రీరామనవమి కానుకగా ఏప్రిల్ 19న రీ-రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ యూత్‌ఫుల్ చిత్రం విడుదలై పదిహేడేళ్లయిన సందర్భంగా రీ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. వరుణ్ సందేశ్, తమన్నా, నిఖిల్ సిద్ధార్థ్, కమలిని ముఖర్జీ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషించారు. అమిగోస్ క్రియేషన్స్ ఈ సినిమాను నిర్మించింది.

# అక్కడ అద్దె కట్టాల్సిన అవసరం లేదు



అందగత్తె మాత్రమే కాదు, ఆదాశర్మ అద్భుతమైన నటి కూడా. 'ది కేరళ స్టోరీ'తో నటిగా ప్రేక్షకుల హృదయాల్లో బలమైన ముద్ర వేసింది తను. ప్రస్తుతం ఆదాశర్మ ఏం చేసినా న్యూసే. తాజాగా దివంగత బాలీవుడ్ నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ ఇంటిని కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ఆ ఇంటిని చూడటానికి వెళ్లింది ఈ అందాల భామ. అంతే.. ఆ ఇంటిని తను కొనేసిందంటూ వార్తలు రావడం, ఇందులో భాగంగా సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ అదే ఇంట్లో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడంటూ పాత స్టోరీలను తిప్పిరాయడం మొదలుపెట్టింది మీడియా. దాంతో ఆదాశర్మకు ఈ విషయంపై స్పందిచక తప్పలేదు. 'ఈ భూమ్మీద లేని వ్యక్తి గురించి ఇష్టం వచ్చినట్టు రాయడం.. మాట్లాడటం సమంజసం కాదు.


సుశాంత్ గొప్ప సినిమాల్లో నటించారు. మంచి నటుడు. ఆయన గౌరవాన్ని కాపాడటం మనందరి ధర్మం. ఆ ఇంటిని కొనలేదు. చూడ్డానికి వెళ్లాను. దాంతో మీడియాపై నాపై ఫోకస్ పెట్టింది. నాపై ఆ మాత్రం ఫోకస్ ఉన్నందుకు సంతోషం. నేను ఆ ఇంటిని నిజంగా కొంటే తప్పకుండా అందరికీ చెబుతాను. ప్రస్తుతం ప్రేక్షకుల గుండెల్లో ఉంటున్నా. అద్దె చెల్లించాల్సిన అవసరం కూడా లేదు' అంటూ అందంగా నవ్వేసింది ఆదాశర్మ.

## ఏం కావాలయ్యా మీకూ..?



అందాలు ఆరబోసే హీరోయిన్ల ఫొటోలకు ఆదరణ ఉండనిదెప్పుడు? ఓ సెలెబ్రిటీ పిక్ సోషల్ మీడియాలో ఇలా అప్‌లోడ్ అవ్వడంతోనే గంటల్లో మిలియన్ల వ్యూస్ వచ్చేస్తుంటాయి. ఫాలోవర్స్, లవర్సూ మరీ ఇంతలా చూసేస్తుంటే ఫొటోగ్రాఫర్లు మాత్రం స్టిల్స్ కోసం ఎగబడకేం చేస్తారు? పాపం అలా లెన్స్ జూమ్ చేస్తూ కనిపించీ కనిపించనట్టుగా ఉన్న ఆ బాలీవుడ్ భామ అందాల్ని ఒడిసి పట్టేయాలని ప్రయత్నించిన ఫొటోగ్రాఫర్లకు మడతడిపోయింది. ఔను, బిగ్‌బాస్ (హిందీ) షో ఫేమ్ అయేషా ఖాన్ ఇటీవల స్టిల్ ఫొటోగ్రాఫర్లను తెగ తిట్టిపోసిందట. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లోని మోత.. లిరికల్ సాంగ్‌లో తన గ్లామర్‌తో అభిమానుల గుండెల్ని ఓ మోత మోగించిందీ సుందరి. ఈ సినిమా మేలో విడుదల కానుండగా, అయేషా ఖాన్ నటించిన మరో సినిమా 'ఓం భీమ్ బుష్' ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమాలతో తెలుగునాట పాపులర్ అయిన ఈ బ్యూటీ పబ్లిక్ ఈవెంట్లలో బిజీగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో ఫొటోగ్రాఫర్లు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారంటూ వారిపై చిందులు వేసిందట. హద్దు మీరి సెలెబ్రిటీల ఫొటోలు తీస్తున్నారంటూ ఆరోపించింది. ఫొటోగ్రాఫర్ల అసభ్య ప్రవర్తన, అనుచిత కోణాల గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో వరుస పోస్టులతో చెలరేగిపోతున్నది. అమర్యాదగా ప్రశ్నిస్తారంటూ, అసౌకర్య క్షణాల్లో ఫొటోలు తీస్తారంటూ తప్పు పట్టింది. 'ఏమిటి ఈ యాంగిల్స్? ఎక్కడ జూమ్ చేస్తున్నారు? అనుమతి అక్కర్లేదా?!..' అంటూ ప్రశ్నించింది.

# పార్వతి తిరువోతుకు బర్త్ డే విషెస్ తెలిపిన 'తంగలాన్' టీమ్





కోలీవుడ్ హీరో చియాన్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తంగలాన్ ఈ సినిమాకు 'కబాలి', 'కాలా', 'సర్పట్ట పరంపర' చిత్రాల ఫేమ్ పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. అయితే ఈ సినిమాను మొదట జనవరి 26 విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. ఇక ఆ తర్వాత ఫిబ్రవరిలో విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. కానీ అప్పుడు కూడా ఈ సినిమాకు కలిసి రాలేదు. ఇక లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు పా. రంజిత్ వెల్లడించాడు. అయితే మూవీ నుంచి కొత్త అప్‌డేట్ రాక చాలారోజుల అవుతున్న విషయం తెలిసిందే.తాజాగా ఈ సినిమాలో నటిస్తున్న మలయాళం హీరోయిన్ పార్వతి తిరువొతు పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా మూవీ నుంచి మేకర్స్ పార్వతికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు.కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొతు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. 'సర్పట్ట పరంపర' ఫేమ్ పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు.

# మళ్లీ ప్రేమ పాఠాలు



అసలు ఉందో లేదో అన్నట్టుగా ఉన్న తన పిడికెడంత నడుము ఒంపుల్లో పోరగాళ్లందరినీ గింగిరాలు తిప్పేసింది ఇలియానా. ఈ గోవా బ్యూటీ నడుం అందాలను చూసి మనసు పారేసుకోని పోరగాడు లేడంటే నమ్మండి. తనదైన అందం, అభినయంతో సినీ ప్రేక్షకులందరూ తనతో ప్రేమలో పడేలా చేసిన ఈ చిట్టి నడుము చిన్నది తాను మాత్రం యూఎస్‌కు చెందిన మైఖేల్ డోలన్‌తో ప్రేమలో పడింది.కొంతకాలం ప్రేమించుకున్న ఈ జంట 2023లో పెండ్లి పీటలెక్కడం, వీరి ప్రేమకు గుర్తుగా అదే ఏడాది చివరిలో ఓ బుడ్డోడు పుట్టడం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం తన కొడుకు కోవా ఫీనిక్స్ డోలన్, భర్త డోలన్‌తో ఆనందంగా జీవితం గడుపుతున్న ఇలియానా ఇటీవల ప్రేమ గురించి చెప్పిన పాఠాలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. ప్రేమ పాఠాలు అనగానే ఏవేవో ఊహించుకోకండి. ఆమె చెప్పింది స్వీయ ప్రేమ గురించే సుమా! ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె చెప్పిన స్వీయ ప్రేమ ముచ్చట్లు ఆసక్తిగా ఉన్నాయి. తన భాగస్వామితో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పిన ఇలియానా డోలన్‌ను ఉద్దేశిస్తూ 'ఎప్పటికీ ఉత్తమమైన వ్యక్తి' అని ట్యాగ్ చేసింది. స్వీయ నియంత్రణతో గుండె పగలకుండా ఆపడం ఎలాగో రాసి ఉన్న ఓ పేజీని షేర్ చేసింది. దురుసుగా ప్రవర్తించడం మంచిదికాదని, వ్యక్తిత్వం కోల్పోయే పరిస్థితి తెచ్చుకోకూడదని చెప్పుకొచ్చింది. మనల్ని మనం ప్రేమించుకోకపోతే మనల్ని ప్రేమించలేని వ్యక్తులకు లోకువ కాక తప్పదని హెచ్చరించింది. సో, ఈ కందిరీగ నడుం సుందరి చెప్పినట్టు మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం ఇప్పుడే మొదలుపెట్టండి. అలా కొన్నాళ్లు పోతే దాని ఫలితం మీకే తెలుస్తుంది! అన్నట్టూ.. ఇలియానా త్వరలో ఓ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో వెండితెరపై మళ్లీ కనిపించనుంది. 'దో ఔర్ దో ప్యార్' పేరుతో తెరకెక్కిన ఈ సినిమాలో విద్యాబాలన్, ప్రతీక్ గాంధీ, సెంథిల్ రామమూర్తి కూడా నటించారు. శిర్షా గుహా ఠాకుర్తా దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రం ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకు రానున్నది.

## విడుదలై నెల కాకుండానే ఓటీటీలోకి వచ్చేసిన జీవీ ప్రకాశ్ 'రెబెల్'



సంగీత దర్శకుడిగా, నటుడిగా సౌత్ ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకున్నాడు సంగీత దర్శకుడు జీవీ.ప్రకాశ్‌కుమార్. ఆస్కార్ గ్రహీత ఏఆర్ రెహమాన్ మేనల్లుడిగా ఎంట్రీ ఇచ్చి సినీ ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు సంపాదించాడు. ఇక వరుస విజయాలతో దూసుకుపోతున్న జీవీ తాజాగా రెబెల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ప్రేమలు ఫేమ్ మమితా బైజూ హీరోయిన్‌గా నటించింది. మార్చి 22న విడుదలైన ఈ చిత్రం తమిళనాట మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా రూ.40 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా విడుదలై నెల రోజులు కూడా కాకముందే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇక ఈ సినిమాతో నికేష్ ఆర్ఎస్ తిరుపతి దర్శకుడిగా పరిచయం అవ్వగా స్టూడియో గ్రీన్ పతాకంపై నిర్మాత జ్ఞానవేల్ రాజా నిర్మించాడు. 1980లలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో స్టూడెంట్స్, రాజకీయాల చుట్టూ ఈ సినిమా తెరకెక్కింది. ఇక ఈ సినిమాలో జీవీ ప్రకాష్ కుమార్, మమితా బైజు, కరుణాస్, సుబ్రమణ్య శివ, షాలు రహీమ్, వెంకటేష్ విపి, ఆదిత్య భాస్కర్, కోలేజ్ వినోద్, ఆదిరా తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా.. ఈ చిత్రానికి అరుణ్ రాధాకృష్ణన్ సినిమాటోగ్రఫీ చేస్తుండగా.. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఎడిటర్‌గా వేతి కృష్ణన్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఉదయ, ఫైటింగ్ కోచ్‌గా శక్తి శరవణన్ తదితరులు ఈ సినిమా కోసం పని చేస్తున్నారు.


## బాక్సాఫీస్ ముందు సిద్ధూ జోరు.. టిల్లుగాడిని ప్రశంసించిన రామ్ చరణ్



టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం టిల్లు స్క్వేర్ రెండేండ్ల కిందట వచ్చిన బ్లాక్ బస్టర్ కామెడీ ఎంటర్‌టైనర్ డీజే టిల్లుకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం మార్చి 29న విడుదలై సూపర్ హిట్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ మీద దండయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ డే రోజే వరల్డ్ వైడ్‌గా రూ. 23.7 కోట్ల రాబట్టిన ఈ చిత్రం మూడు రోజుల్లో రూ.50 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ సినిమా 9 రోజుల్లో రూ.98 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైనమెంట్స్ సోషల్ మీడియాలో రాసుకోచ్చింది. రానున్న4 రోజులు ఉగాది, రంజాన్ పండుగలు ఉండడంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే ఈ సినిమాపై టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ ప్రశంసలు కురిపించాడు. ఈ సినిమాకు సాధించిన భారీ విజయానికి రామ్ చరణ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. డియర్ సిద్ధూ, మీ అద్భుత విజయం పట్ల చాలా గర్వంగా ఉంది. ఈ విజయం సాధించిన అనుపమ, మల్లిక్ రామ్, సంగీత దర్శకులు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అలాగే టిల్లు టీమ్ మొత్తానికి నా హృదయపూర్వక అభినందనలు.

# ఇంట్లో ఉక్కపోత
# బయట దోమల బెడద

- దోమల నివారణలో చేతులెత్తేసిన అధికార యంత్రాంగం
- దోమల బెడదతో దిక్కుతోచని స్థితిలో జనాలు
- లోపించిన పారిశుద్ధ్య కార్యక్రమాలే దోమల ఉధృతికి కారణం
- అటకెక్కిన పాంగింగ్ కార్యక్రమం
- దోమల నిర్మూలనకు అడ్డంకిగా మారిన ఆర్థిక పరిస్థితి
- పెరుగుచున్న జనాభకు సరిపోని డ్రైనేజీ వ్యవస్థ
- ఖర్చు కోట్లల్లో ఉన్నను ఫలితం మాత్రం శూన్యం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** మహానగరంలో ప్రజలు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారు. మురుగునీరు పారే ప్రాంతాలలో దోమల వృద్ధి మరింత అధికంగా ఉంది. దీంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలు దోమల బెడదతో విషజ్వరాలకు గురై ప్రాణాలను సైతం కోల్పోతున్నారు. ఇక వేసవి కాలం కావడంతో ఇండ్లల్లో తీవ్ర ఉక్కపోతగా ఉండటంతో రాత్రి సమయంలో ఆరుబయట నిద్రించాలంటే దోమ కాటుకు నిద్రపట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. దోమలను నివారించాల్సిన మలేరియా అధికారులు చేతులేత్తేయడంతో పరిస్థితి మరింత జఠిలంగా మారింది.



### అంతంతమాత్రంగా నివారణ చర్యలు

మహానగరంలో నివసించే ప్రజలు దోమలతో ఇబ్బందులకు గురై నరకాన్ని అనుభవిస్తున్నారు. ములుగునీరు ప్రవహించే ప్రాంతాలలో నిల్వ ఉండే నీటిలో దోమలు గుడ్లు పెట్టడంతో దోమలు వృద్ధి చెందడంతో పరిస్థితి సంకటంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలను శుభ్రం చేసినను అది పూర్తిస్థాయిలో జరగక పోవడంతో కొద్ది రోజులకే పిచ్చి మొక్కలు పెరగి నీరు చేరి దోమల వృద్ధికి అనుకూలంగా మారింది. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించడంతో ఎక్కడ చూసినను మురుగునీరు నిల్వ ఉండి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఇళ్ల మధ్య మురుగునీరు కాల్వలలో నీరు నిల్వడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అలాగే మరికొన్ని ప్రాంతాలలో దోమలతో పాటు పందులు మురుగు నీటిలో ఆవాసాలను ఏర్పాటు చేసుకొని రోగాలకు కారణమవుతున్నాయి. అత్యంత వేగంగా విస్తరిస్తున్న మహానగరంలో పెరుగుచున్న జనాభకు సరిపోను డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చెందక పోవడంతో ప్రతి నిత్యం ఎక్కడో ఒక చోట డ్రైనేజీలు పోంగి రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తుండడం సాధారణంగా మారింది. మరికొన్ని కాలనీలలో డ్రైనేజీ సిస్టం లేక ఇండ్ల మద్యనే మురుగు నీరు ప్రవహిస్తుండడం గమనార్హం. ఇక నగర శివారు ప్రాంతాలలో ఉన్న మున్సిఫల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో అడపదడపా ఫాగింగ్ చేసినను ప్రయోజనం లేదు. సాయంత్రం తలుపు తెరిస్తే చాలు దోమలు ఇంటిని ముంచెత్తుతున్నాయి. సాయంత్రం అయితే చాలు దోమలతో తలుపులు తెరవలేని పరిస్థితి నెలకొంది. ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు, పలు వ్యాధులతో ఆస్పత్రుల పాలవుతున్నారు.
కాలనీలలో మునిసిఫల్ పారిశుధ్య సిబ్బంది పరిసరాలను శుభ్రం చేయడంలో నెలకొన్న అలసత్వం కూడ సమస్యకు ప్రధాన కారణం. ప్రధానంగా నగరంలోని పలు కాలనీలలో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు అధికంగా ఉండగా వాటిలో పిచ్చి మొక్కలు పెరిగి నీరు చేరడంతో దోమలకు ఆవాసాలుగా మారి దోమల సంతతి పెరిగిపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది.

### ఖర్చు చేసిన కానరాని ఫలితం

మహానగరంలో రోడ్లను ఊడ్చుడానికి, మురుగు కాల్వల్లో పూడిక తీయడానికి, చెత్తను సేకరించడానికి రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రతి ఏడాది దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నారు. సంవత్సరానికి ఖర్చు కోట్లు దాటుతున్నను ఫలితం మాత్రం శూన్యం సున్నం, బ్లీచింగ్ వాటికోసం కోట్లలో ఖర్చు చేసినను దోమల నివారణ తగ్గడంలేదు. దోమల బెడదను తప్పించు కోవడానికి ప్రజలు నెలకు వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తుంది. మస్కిటో కాయిల్స్, లిక్విడేటర్స్ వాడుతున్నారు. మున్సిఫల్ కార్పోరేషన్లు, మునిసిపాలిటి ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహణ పూర్తిగా అటకెక్కించారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో ఫాగింగ్ జాడే లేదు. ఇప్పటికే పలు మునిసిపాలిటిలలో ఫాగింగ్ నిర్వహణకు లక్షల్లో ఖర్చు చేసి ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసినట్లు సమాచారం. అయినన పాగింగ్ చేస్తున్న జాడేలేదు.

### దోమలతో సోకే వ్యాధుల గురించి అవగాహన - నివారణ చర్యలు

ఈ మధ్యకాలంలో సంక్రమిస్తున్న వ్యాధుల్లో చాలా వరకు దోమకాటుకు సంబంధించినవే. దోమ కాటు తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తు లేనిపోని రోగాలన్నీ సంక్రమిస్తాయని అనేక అధ్యయనాల వల్ల తెలుస్తుంది. పరిశుభ్రత లోపం వల్లే దోమలు రోజురోజుకు వృద్ధి చెందుతు తమ ఉనికిని చాటుతున్నాయి. హత్యలు, దాడుల వల్ల మరణిస్తున్నవారి కంటే దోమల వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నవారి సంఖ్యనే అధికంగా ఉండడం గమనార్హం. అంటే దోమల ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

#### మలేరియా

ఆడ అనాఫిలీస్ దోమ కుట్టడం వల్ల మలేరియా వ్యాధి సోకుతుంది. మలేరియాతో బాధపడుతున్న రోగిని దోమ కుట్టడం వల్ల దాని కడుపులోకి వ్యాధికారక పరాన్నజీవి ప్రవేశించి అక్కడ పెరుగుతుంది. ఇదే దోమ మరో వ్యక్తిని కుట్టినప్పుడు ఆ వ్యక్తి రక్తంలోకి చేరి మలేరియాకు కారణమవుతుంది.

**లక్షణాలు:**

చలి, వణుకుతో జ్వరం రావడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, జ్వరం వస్తు పోతు ఉంటుంది.

#### డెంగ్యూ

పగటి సమయంలో కుట్టే యెడీస్ ఆడ దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి సంక్రమిస్తుంది. ఇది సాధారణ వైరస్ జ్వరం. ఎముకలు, కండరాలు, కీళ్లనొప్పులతో జ్వరం మొదలవుతుంది. ప్లేట్లెట్స్ ఒక్కసారిగా తగ్గిపోతాయి.

**లక్షణాలు:**

హఠాత్తుగా తీవ్ర జ్వరం రావడం, కదలలేని స్థితి, ఎముకలు, కండరాలలో భరించలేని నొప్పి, శరీరంపై ఎర్రని దద్దుర్లు, వాంతులు, వికారం, నోరు ఎండిపోవడంతో పాటు చిగుళ్ళు, ముక్కు ద్వారా రక్తం వస్తుంది.

#### మెదడువాపు

క్యూలెక్స్ ఆడదోమ కుట్టడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. జపనీస్ ఎన్సెఫలైటీస్ వైరస్ ద్వారా వ్యాపిస్తుంది. ఎక్కువగా 2 నుంచి 14 ఏళ్ల లోపు పిల్లల్లో ఈ వ్యాధి వస్తుంది.

**లక్షణాలు:**

ఆకస్మికగా జ్వరం వచ్చి తీవ్రత ఎక్కువ కావడం, విపరీతమైన తలనొప్పి, వాంతులు రావడం, అపస్మారక స్థితికి లోనుకావడం, శరీరంలో ఏదో ఒకపక్క పక్షవాతానికి గురికావడం, ఫిట్స్ రావడం. ఈ వ్యాధి ఎక్కువగా 2 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లల్లో వస్తుంది.

#### చికున్ గున్యా

ఏడిస్ దోమల వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. చేతులు, కాళ్లలో, కీళ్లలో వాపు వచ్చి కనీసం అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. జ్వరంతో మనిషి బలహీనంగా తయారవుతాడు.

**లక్షణాలు:**

తలనొప్పి, వాంతులు, వికారంతో పాటు హఠాత్తుగా జ్వరం, కీళ్ల నొప్పులు, సరిగా నిలబడలేకపోవడం.

#### పైలేరియా

దీనిని బోదకాలు అని కూడా అంటారు. క్యూలెక్స్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. శరీరంలోని ఏ భాగానికైనా బోధకాలు సోకుతుంది.

**లక్షణాలు:**

తరచూ జ్వరం, చంకల్లో, గజ్జల్లో బిల్లలు కట్టడం, వెన్నుముక దగ్గరి నుంచి అన్ని అవయవాలకు వాపు, కాళ్లు, చేతులు, స్థనాలు, వరిబీజం, బుడ్డ, జ్ఞానేంద్రియాలు పాడవుతాయి.

### దోమల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

డెంగీ, చికున్ గున్యా, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధులను నివారించాలంటే వైద్యం ఇంటి నుంచే ప్రారంభించాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే తప్ప దోమల నియంత్రణ పూర్తిగా సాధ్యంకాదు. కాబట్టి ఎవరికి వారు ఇంటి లోపల దోమలు లేకుండా చూసుకోవడమే వీలైన మార్గం.

**ఐస్ ముక్కలు:**

దోమలు కార్బన్ డై ఆక్సైడ్‌కు ఆకర్షితమవుతాయి. ఐస్ గడ్డలు కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తాయి. కాబట్టి ఐస్ గడ్డలను ఓ కంటెయినర్‌లో పెట్టి ఇంట్లో అక్కడక్కడ ఉంచాలి. దోమలు వీటి దగ్గరకు చేరతాయి. అప్పుడు దోమల ఎలక్ట్రిక్ బ్యాట్ తో చంపేయవచ్చు

**వేపనూనె:**

వేపనూనె, కొబ్బరినూనెను 1:1 నిష్పత్తిలో తీసుకొని చర్మంపై రాసుకోవాలి. వేప వాసన చూసి దోమలు పారిపోతాయి. వేపలో యాంటీ బ్యాక్టీరియా, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్, యాంటీ ప్రోటోజోల్ గుణాలు ఉన్నాయి.

**కాఫీ గ్రౌండ్స్:**

ఇంటి సమీపంలో నీరు నిలిచిన చోట దోమలు గుడ్లు పెట్టి ఉంటాయి. కాఫీ డికాషన్ చల్లడం ద్వారా అందులోని దోమల గుడ్లు నీటిపైకి చేరతాయి. అవి ఆక్సీజన్‌కు లోనయి దోమలుగా మారకుండానే నిర్వీర్యమవుతాయి.

**నిమ్మనూనె:**

దోమల నివారణకు యూకలిప్టస్, లెమన్ ఆయిల్‌ను చర్మంపై రాసుకోవాలి. దీనివల్ల మన చర్మానికి ఎలాంటి హానీ ఉండదు. వీటిలో ఉండే సినోల్ రసాయనం యాంటీసెప్టిక్ కీటక నివారిణిగా పనిచేస్తుంది.

**కర్పూరం:**

చీకటి పడుతున్న వేళలో ఇంటి తలుపులు మూసేసి కర్పూరం వెలిగించండి. 20 నిమిషాల తర్వాత తలుపు తెరిస్తే దోమలు కనిపించవు. కర్పూరం మంచి కీటక నివారిణిగా పనిచేస్తుంది.

**తులసి:**

పారాసైటాలజీ అనే పత్రిక దోమల నివారణలో తులసి ప్రాధాన్యం గురించి రాసింది. దోమల లార్వాను చంపేందుకు తులసి చక్కగా పనిచేస్తుందట. మన ఆయుర్వేదం కూడా ఇదే చెప్పింది. ప్రతీ ఇంట్లోను తులసి మొక్కలను ఉంచుకోవడం వల్ల చాలా వరకు దోమల సమస్య తగ్గుతుంది.

దోమల వల్ల వచ్చే వ్యాధుల్లో ప్రతీ సంవత్సరం 7.25 లక్షల మందికి పైగా చనిపోతున్నారని అధ్యయనాలు చెప్తున్నాయి. హత్యలు, దాడుల వల్ల 4.75 లక్షల మంది, పాము కాటు వల్ల 50 వేల మంది చనిపోతున్నారు. అంటే వీటన్నింటి కంటే దోమ ద్వారా పోతున్న ప్రాణాలే ఎక్కువ. దోమకాటు వల్ల ప్రతీ సంవత్సరం 20 లక్షల మంది అనారోగ్యానికి గురవుతున్నారు. దోమల్లో వేలాది రకాలున్నప్పటికీ 5-6 రకాల దోమలే మనిషి పాలిట ప్రాణాంతకంగా మారుతున్నాయి. దోమకాటు వల్ల డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు, పైలేరియా వంటి వ్యాధులు సోకి మనిషి ప్రాణాలు పోతున్నాయి.

### దోమలను నివారించటం ఎలా

- ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.
- నీరు నిల్వ ఉన్న గుంతలలో క్రిమిసంహారక మందులు, కిరోసిన్ లేదా వాడిన ఇంజనాయిల్లో ముంచిన గుడ్డ ఉండలలో వేయాలి. దీంతో దోమల లార్వాలు చనిపోతాయి.
- నీటి గుంతలను గుర్తించి మట్టితో ఎప్పటికప్పుడు పూడ్చివేయాలి.
- మురికినీరు ఎప్పకటికప్పుడు వెళ్లిపోయే విధంగా చర్యలు తీసుకోవాలి నీటి ట్యాంకులు, డ్రమ్ములపై మూతలు సరిగా ఉంచాలి.
- ఇంట్లో, ఇంటిచుట్టు పనికిరాని కూలర్లు, పాత టైర్లు, డ్రమ్ములు, వాడని రోళ్ల, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, సీసాలు లేకుండా చూసుకోవాలి.
- కిటికీలకు, డోర్లకు జాలీలు బిగించాలి. వ్యక్తిగత రక్షణకు దోమతెరలు, కాయిల్స్ వాడాలి.
- శరీరాన్ని కప్పి ఉంచే దుస్తులు ధరించాలిధరించాలి

## రాయితీ ఎత్తేసి ప్రయాణికులకు షాకిచ్చిన
# హైదరాబాద్ మెట్రో



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**ఎండల్లో కూల్ కూల్ గా ప్రయాణించవచ్చని అనుకున్న ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో షాకిచ్చింది. ఇప్పటి వరకు ఇస్తున్న రాయితీకి మంగళం పాడుతూ నిర్ణయం వెలువరించింది. ఉదయం, రాత్రి వేళల్లో ఇచ్చే 10 శాతం రాయితీని ఎత్తివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మెట్రో అధికారుల నిర్ణయంపై ప్రయాణికులు మండిపడుతున్నారు. మెట్రోలో రెగ్యులర్ గా ప్రయాణించే వారికోసం గతంలో అధికారులో రూ.59 హాలిడే కార్డును తీసుకొచ్చారు. ఇది కొనుగోలు చేసిన వారికి ఉదయం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు, రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు చేసే ప్రయాణాల్లో టికెట్ పై 10 శాతం డిస్కౌంట్ ఇస్తుంది. అయితే, రాష్ట్రంలో ఎండలు పెరగడంతో బస్సులు, సొంత వాహనాల్లో వెళ్లేందుకు చాలామంది వెనకాడుతున్నారు. సిటీ వాసులు ప్రస్తుతం మెట్రో ప్రయాణానికే మొగ్గు చూపుతున్నారు. దీంతో మెట్రో రైళ్లలో రద్దీ పెరిగింది. ఈ రద్దీని క్యాష్ చేసుకోవడానికే మెట్రో అధికారులు హాలిడే కార్డును రద్దు చేశారని ప్రయాణికులు మండిపడుతున్నారు. వెంటనే రాయితీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## కేసీఆర్‌పై ఎన్నికల సంఘానికి
# కాంగ్రెస్ ఫిర్యాదు

- సిరిసిల్లలో కేసీఆర్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఆరోపణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావుపై చర్యలు తీసుకోవాలంటూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ నిన్న కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొన్నారు. సిరిసిల్లలో ఎండిన పంటలు పరిశీలించిన అనంతరం నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నాయకులను ఆయన దూషించారని, ఈ సందర్భంగా వాడిన భాష ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. ఫిర్యాదును సమర్థిస్తూ వివిధ పత్రికల్లో వచ్చిన కథనాల క్లిప్పింగ్‌లను లేఖకు జోడించారు.

# క్రికెట్‌లో ధోనీ మాదిరిగా రాజకీయాల్లో రాహుల్ గాంధీ 'బెస్ట్ ఫినిషర్'..

- రాజ్‌నాథ్ సింగ్ వ్యంగ్యాస్త్రాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ టార్గెట్‌గా కేంద్ర మంత్రి, బీజేపీ అగ్రనేత రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు గుప్పించారు. క్రికెట్‌లో ఎంఎస్ ధోని మాదిరిగా రాజకీయాల్లో రాహుల్ గాంధీ 'బెస్ట్ ఫినిషర్' అని అన్నారు. రాహుల్ గాంధీ బెస్ట్ ఫినిషర్ కాబట్టే పలువురు కీలక నేతలు కాంగ్రెస్‌ను వీడారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీని పూర్తిగా ఖాళీ చేసేవరకు రాహుల్ గాంధీ ఆగరని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని సిద్ధి జిల్లాలో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. " కాంగ్రెస్ కీలక నేతలు ఎందుకు పార్టీని వీడుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందోనని నేను కొన్నిసార్లు ఆశ్చర్యపోయాను. మొత్తానికి ఒక నిర్ణయానికి వచ్చాను. క్రికెట్‌లో బెస్ట్ ఫినిషర్ ఎవరు?... ధోనీ. మరి ఎవరైనా నన్ను భారత రాజకీయాల్లో బెస్ట్ ఫినిషర్ ఎవరని అడిగితే రాహుల్ గాంధీ అని ఠక్కున చెబుతాను. అందుకే పలువురు నేతలు కాంగ్రెస్‌ను వీడారు" అని రాజ్‌నాథ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అవినీతితో విడదీయరాని సంబంధం ఉందని ఆరోపించారు. అవినీతి, కాంగ్రెస్ మధ్య అవినాభావ సంబంధం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చాలా అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్నాయని, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలోని ఏ మంత్రిపైనా అలాంటి ఆరోపణలు రాలేదని అన్నారు. ఒకప్పుడు భారత రాజకీయాన్ని శాసించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం రెండు, మూడు చిన్న రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' ప్రతిపాదనపై కాంగ్రెస్ వాదనను రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే సమయం, వనరులు మిగులుతాయన్నారు. జమిలి ఎన్నికల ద్వారా భారత ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో రెండుసార్లు ఎన్నికలు జరగాలన్నారు. ఒకసారి స్థానిక సంస్థలకు, మరోసారి అసెంబ్లీలు, లోక్‌సభలకు ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588